S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక | తెలుగు దినపత్రిక



సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 19 | సంచిక: 78 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 2 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |





# రాజకీయ మనుగడ కోసం జలవివాదం

## వరుస ఎన్నికల్లో ఓటమితో తెరపైకి నీటి పంచాయితీ

- ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు
- బీఆర్ఎస్ హయాంలో నీటి వాటాలు వదులుకున్నారు
- కేసీఆర్, హరీష్ రావుల సంతకాలు బయటపెడతా
- కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారు
- తెలంగాణ వాటాను మనం వాడుకోలేని దుస్థితికి తెచ్చారు
- అసెంబ్లీలో ఆరోగ్యకరమైన చర్చకు రావాలి
- 'నీళ్లు-నిజాలు' అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్
- మీడియాతో సీఎం రేవంత్ కీలక అంశాలు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 1:** పాలమూరు సహా అనేక విషయాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు జలదోపిడీ అంటూ ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు. నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలది సంకుచిత స్వభావమని విమర్శించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నదీ జలాల అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

మిగతా 3 లో



# నేటి నుంచి పట్టాదారు పాస్ పుస్తకం

### 9వ తేదీ వరకూ రైతుల ఇంటికి వెళ్లి సిబ్బంది అందజేత
### ఆఖరి రోజు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా...
### మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడి

5

**అమరావతి :** రాష్ట్రంలోని భూ యజమానులకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సర కానుక ను అందించింది. 22 ఏ లో ఉన్న కొన్ని రకాల నిషిద్ధ భూములకు విముక్తి కల్పించి యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. గురువారం సచివాలయంలో రాష్ట్రంలో 5 రకాల భూములను 22ఏ జాబితా నుంచి తొలగిస్తూ కొత్త సంవత్సరం తొలిరోజు దస్త్రం పై తొలి సంతకాన్ని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ చేశారు. మిగిలిన 5 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. నేటి నుంచి 5 కేటగిరీలకు చెందిన

మిగతా 5 లో

## త్వరలో జర్నలిస్టు సంఘాలతో సమావేశం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2



## ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

### భారీగా సాగిన మద్యం అమ్మకాలు

డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం

రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి.

2



## గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన

ఫ్యూచర్ సిటీతో కొత్త జిల్లాకు ఛాన్స్

కసరత్తు చేస్తోన్న ప్రభుత్వం

03






## చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

03

పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు



## బంగ్లాలో ఆగని దాడులు

మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మరో హిందూ వ్యక్తి

.. వివరాలు 4లో

## రెండేళ్లు గడిచినా హామీలపై నిర్లక్ష్యం

- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపాటు
- బీఆర్ఎస్ డైరీని ఆవిష్కరించిన కేటీఆర్

క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

వివరాలు 2వ పేజీలో



మేమూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం

2




## భారత ఉద్యోగులకు అమెజాన్ ఊరట

4

## కొత్త సంవత్సరం విషాదం

స్విట్జర్లాండ్‌లో పెను విషాదం

- పేలుడుకు 40 మంది దుర్మరణం

హైదరాబాద్‌లో బిర్యాని తిని ఒకరు మృతి

3



నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో బిర్యాని తిని ఒకరు మృతి చెందగా, 15 మంది తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.

# భారత్ సార్వభౌమాదికారాన్ని తక్కువ చేసే యత్నం

**చైనా తీరుపై మండిపడ్డ ఎంపీ అసదుద్దీన్**



**హైదరాబాద్, జనవరి 1:** భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు తమ దేశం మధ్యవర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొనడాన్ని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. చైనా చేసిన ఆ వ్యాఖ్యలపై తన సోషల్ మీడియా పోస్టులో స్పందించారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చైనా చెప్పడం అవమానకరమని, ఆ వ్యాఖ్యలకు కేంద్ర సర్కారు గట్టి బదులు ఇవ్వాలని అన్నారు. భారతీయ హుందాతనాన్ని, సార్వభౌమత్వాన్ని చైనా తక్కువ చేసి మాట్లాడడం సరికాదు అన్నారు. ఆపరేషన్ సింధూర్ వేళ ఇండోపాక్ మధ్య తీవ్ర సంక్షోభం నెలకొన్నదని, వాణిజ్య బెదిరింపులతో శాంతి నెలకొల్పినట్లు ట్రంప్ చెప్పారని, ఇప్పుడు చైనా మంత్రి కూడా ఇలాంటి ప్రకటన చేయడం భారత్‌ను కించపరచడమే అవుతుందని ఓవైసీ అన్నారు. చైనా వ్యాఖ్యలను భారత్ బలమైన రీతిలో వ్యతిరేకించాలన్నారు. భారత్, పాకిస్థాన్ దేశాలను ఒకే స్థాయిలో పెట్టి, దక్షిణాసియాలో మేటి దేశంగా మార్కులు కొట్టేసేందుకు చైనా ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. చైనా పర్యటనకు వెళ్లిన సమయంలో ప్రధాని మోదీ ఈ విషయాన్నే అంగీకరించారా అని నిలదీశారు. ఇండోపాక్ సమరాన్ని మధ్యవర్తిత్వం ద్వారా ఆపినట్లు చైనా చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం అధికారికంగా ఆ వ్యాఖ్యలను ఖండించాలని, మూడవ దేశం జోక్యం చేసుకోలేదన్న విషయాన్ని చెప్పాలని ఓవైసీ కోరారు.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**మెదక్ ఎంపీ రఘునందన్ డిమాండ్**



**సిద్దిపేట, జనవరి 1 :** పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. గురువారం అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ఎ÷–లాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. మహాత్మాగాంధీ కలలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు. మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశిరచారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు – మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# జీఓ 252పై త్వరలో జర్నలిస్టు సంఘాలతో సమావేశం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్, జనవరి 1:** జర్నలిస్టులను విభజించి పాలించాలనే ఆలోచనతో అక్రిడిటేషన్లలో కోత విధిస్తూ తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252ను సవరించాలని కోరుతూ పలు జర్నలిస్టు సంఘాల నేతలు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గురువారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం, ఆయన జర్నలిస్టు నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జీ.ఓ 252పై ఉన్న అభ్యంతరాలను ప్రభుత్వం గమనిస్తోందని, జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా త్వరలోనే అన్ని జర్నలిస్టు సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అందరి అభిప్రాయాలు తీసుకుని సమగ్రంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి. యోగానంద్, తెలంగాణ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్టుల యూనియన్ (తెంజు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర్ ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, కోశాధికారి బాపురావు, దెయ్యాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లు గడిచినా హామీల అమలుపై నిర్లక్ష్యం



- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపాటు
- బీఆర్ఎస్ డైరీని ఆవిష్కరించిన కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 1:** క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని కెటిఆర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు. జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి 'ఇది నా జెండా'అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు ? 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు. 2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు–ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## మేమూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం

హైదరాబాద్, జనవరి 1: నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఉపన్యాసాలు ఇస్తారా అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఅర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సభలో సమాన హక్కులు ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. 'మేము మీ దగ్గర నుంచి ఏమి నేర్చుకోవాలి. చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా' అని అన్నారు. మేడిగడ్డ ఎలా పేల్చామో చెబుతారా. సుంకిశాల ఎలా కూల్చామో చూపిస్తారా. వట్టెం పంప్ హౌస్ ఎలా ముంచామో వివరిస్తారా. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా నీళ్లు అందించిందా' అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క చెరువునూ బాగు చేయలేదని, ఒక్క కాలువనూ మరమ్మత్తు చేయలేదని విమర్శించారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 1:** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, తన పరిధిలో పరిష్కరించగల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ, జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు ప్రకటించాలని ముఖ్యమంత్రిని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి, జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, కార్యదర్శులు వి. యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, అజిత్, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియుద్దీన్, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం యూనియన్ ప్రతినిధి బృందం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసింది.

# ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

**భారీగా సాగిన మద్యం అమ్మకాలు**


**డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం**

**హైదరాబాద్, జనవరి 1:** రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా, రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్త మద్యం పాలసీ ద్వారా నవంబర్‌లో దుకాణాలను కేటాయించగా.. డిసెంబరు ఒకటో తేదీ నుంచి కొత్త వ్యాపారులు విక్రయాలు ప్రారంభించారు. వారికి డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం, తర్వాత క్రిస్మస్, ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు కలిసి వచ్చాయి. డిసెంబరు తొలి రెండు వారాల్లో పెళ్లిళ్లు, పర్యాటక ప్రాంతాల్లో ఈవెంట్లతోనూ మద్యం అమ్మకాలు పెరిగాయి. డిసెంబరు 30న ఒక్క రోజే రూ.375 కోట్ల విక్రయాలు నమోదవగా.. 31న సాయంత్రానికే అమ్మకాలు రూ.350 కోట్లు దాటేశాయి.

# తెలంగాణ విద్యా విధానంలో భాగస్వామ్యం చేయాలి

**మంత్రి శ్రీధర్ బాబుకు టి సాట్ సీఈవో వినతి**

**హైదరాబాద్, జనవరి 1 :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే 'నూతన విద్యా విధానం' లో టి–సాట్ నెట్‌వర్క్‌ను భాగస్వామిని చేసే విధంగా చూడాలని ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి 'నూతన విద్యావిధానంలో టి–సాట్ భాగస్వామ్యం' పేరుతో టి–సాట్ రూపొందించిన విధి విధానాల ప్రణాళిక డాక్యుమెంట్ ను సీఈవో అందచేశారు. విద్యా శాఖకు సంబంధించి ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యతో పాటు యూనివర్సిటీ స్థాయిలోనూ టి–సాట్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి మంత్రికి తెలిపారు. విద్యా ఛానళ్ల ప్రసారాల్లో 39 వేల వీడియోలు కలిగి 140 మిలియన్ వ్యూస్ తో దేశంలోనే టి–సాట్ మొదటి స్థానంలో నిలిచి,




తెలంగాణలోని సుమారు 80 శాతం చదువరులకు వివిధ రకాల కార్యక్రమాలతో చేరువైందని వివరించారు. ఆధునిక సమాజంలో పూర్తిగా డిజిటల్ మీదే విద్యా వ్యవస్థ ఆదారపడే అవకాశాలున్నందున భవిష్యత్ ను ఆలోచించి టి–సాట్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని వేణుగోపాల్ రెడ్డి మంత్రికి వివరించారు. ఇటీవలి కాలంలో 'ఆన్వల్ స్టూడెంట్ కాంపిటషన్స్–2025' పేరుతో టి–సాట్ నిర్వహించిన పోటీలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధికార యంత్రాంగాన్ని భాగస్వాములను చేయడమే అందుకు ఉదాహరణ అని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించబోయే నూతన విద్యా విధానంలో టి–సాట్‌ను సైతం భాగస్వామిని చేస్తే డిజిటల్ కంటెంట్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి టి–సాట్ డిజిటల్ సహకారాన్ని అందించడానికి సిద్దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటి శాఖ పరిధిలో ఉన్న టి–సాట్ నూతన విద్యావిధాన రూపకల్పనంలో భాగస్వామిని చేసేలా చూడాలని కోరారు. మంత్రిని కలిసిన సందర్భంగా సీఈవో వేణుగోపాల్ రెడ్డి వెంట టి–సాట్ ఎగ్జక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాదిక్ ఉన్నారు.

# రాజకీయ మనుగడ కోసం జలవివాదం

మొదటి పేజీ తరువాయి



ఈ ప్రజంటేషన్‌కు హాజరై ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ఏపీ ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. గతంలో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ నీటి చౌర్యం చేస్తున్న.. తెలంగాణ వాటాను మనం వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ఆ ప్రాజెక్టును మార్చారని మండిపడ్డారు. తల వదిలేసి తోక దగ్గర నీళ్లు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేశారని విమర్శించారు. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల ఒప్పందాన్ని కేసీఆర్ చేశారని ఆరోపణలు చేశారు. ఏపీకి 66శాతం నీళ్లు శాశ్వత హక్కు వచ్చేలా కేసీఆర్ సంతకం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ నీటి లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది. బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు.. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్దాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు' అని సీఎం విమర్శించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమిషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమిషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానం పలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం అని సీఎం అన్నారు. ఇదిలావుంటే పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు–నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఉత్తమ్ మండిపడ్డారు.

# గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన

## ఫ్యూచర్ సిటీతో కొత్త జిల్లాకు ఛాన్స్




**హైదరాబాద్, జనవరి 1 :** హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనిని బట్టి మరో కొత్త జిల్లా ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్టు సమాచారం. గ్రేటర్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మారిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని సమాచారం. హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు చోటుచేసుకోనున్నాయి. జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నారు. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని కూడా మల్కాజిగిరి జిల్లాలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలుండగా... ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో.. అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానుంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో... జిల్లా అంతవరకు విస్తరించనుంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్ (హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా... అది జీహెచ్ఎంసీ పరిధి దాటి ఉండడంతో ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

# జర్మనీలో అగ్నిప్రమాదం

## తెలంగాణ విద్యార్థి మృతి

**జనగామ, జనవరి 1:** ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లిన తెలుగు విద్యార్థులు అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఇటీవలే అనేకం చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం అమెరికాలో తెలంగాణకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ ఘటన మరవకముందే తాజాగా మరో స్టూడెంట్ మృతి చెందారు. కొత్త ఏడాది రోజున జర్మనీ లో ఓ తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థి తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన తోకల హృతిక్ రెడ్డిగా గుర్తించారు. అతను ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లినట్లు తెలిసింది. హృతిక్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో.. ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందాడు. హృతిక్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# కొత్త సంవత్సరం.. విషాదం

స్విట్జర్లాండ్‌లో పెను విషాదం

పేలుడుకు 40 మంది దుర్మరణం

హైదరాబాద్‌లో బిర్యాని తిని ఒకరు మృతి.. 15మందికి అస్వస్థత..

**న్యూఢిల్లీ, జనవరి 1:** నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు–జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.

## హైదరాబాద్‌లో బిర్యాని తిని ఒకరు మృతి

**హైదరాబాద్, జనవరి 1:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 31 రాత్రి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా జరుపుకున్నారు. పబ్బులు, క్లబ్బులు, ఫామ్ హౌస్, రిసార్ట్స్ కొంతమంది సొంత రూముల్లో న్యూ ఇయర్ సంబరాలు చేసుకున్నారు. కొత్త ఏడాదిలో కొన్నిచోట్ల విషాదాలు చోటు చేసుకున్నాయి. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా బిర్యాని తిని ఒకరు మృతి చెందగా, 15 మంది తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషాద ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్‌లో జరిగింది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా 17 మంది మద్యం సేవించి చిల్ అయ్యారు. బిర్యానీ తిన్న పాండు(53) అస్వస్థతకు గురై చనిపోయాడు. మరో 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. వాళ్లందరినీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తు న్నారు. ఇదిలా ఉంటే.. హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అనుమానితులను తనిఖీలు చేశారు. ఈ క్రమంలోనే నార్సింగ్‌లో డ్రగ్స్‌తో ఇద్దరు యువకులు



పట్టుబడ్డారు. రాజమండ్రికి చెందిన శ్రీనివాస్ కళ్యాణ్, గోవాకు చెందిన విజయ్ డ్రగ్స్ తీసుకున్నారని,వారిని టెస్ట్ చేయగా పాజిటీవ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు.



# సందడిగా లోక్‌భవన్

## గవర్నర్‌కు సీఎం, మంత్రుల న్యూ ఇయర్ విషెష్

**హైదరాబాద్, జనవరి 1:** న్యూ ఇయర్ సందర్భంగా లోక్‌భవన్‌లో వేడుకలు జరిగాయి. గవర్నర్ విష్ణుదేవ్ వర్మను పలువురు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో లోక్‌భవన్ సందడిగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు కలిసి పుష్పగుచ్చం అందించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ,హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని , ప్రజలకు న్యాయవ్యవస్థ, ప్రభుత్వ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. పలువురు మంత్రులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి విషెస్ చెప్పారు. మంత్రులు వివేక్ వెంకటస్వామి, సీతక్క, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ గవర్నర్ కు పుష్ప గుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు గవర్నర్ కు విషెస్ చెప్పారు.

# పబ్బులపై ఈగిల్ టీమ్‌ల దాడులు

## డ్రగ్స్ వాడిన ఐదుగురు డీజేల అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 1:** భాగ్యనగరంలో డ్రగ్స్ వినియోగంపై ఈగల్ టీమ్ కఠిన చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో పబ్బులపై నిర్వహించిన ఆకస్మిక సోదాల్లో డ్రగ్స్ వినియోగాన్ని గుర్తించారు. సిటీలోని నాలుగు ప్రముఖ పబ్బుల్లో ఈగల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఐదుగురు డీజేలు డ్రగ్స్ తీసుకొని మ్యూజిక్ ఆపరేట్ చేస్తున్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అధికారుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బఫెలో వైల్డ్ వింగ్స్, షెర్లాక్ ఇల్యూషన్, వేవ్ పబ్‌లలో పనిచేస్తున్న డీజేలు డ్రగ్స్ ప్రభావంలో మ్యూజిక్ నిర్వహిస్తున్నారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో శ్రీధర్, డేవిడ్, తన్వీర్ సింగ్, మణిభూషణం, రవికృష్ణ అనే ఐదుగురు డీజేలను పోలీసులు అరెస్ట్ చేశారు. పబ్బుల్లో యువతను ఆకర్షించే విధంగా డీజేలు డ్రగ్స్ వినియోగిస్తూ మ్యూజిక్ ప్లే చేస్తున్నారని తెలిపారు. పబ్బుల సంస్కృతిలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భాగ్యనగరంలో డ్రగ్స్ రహిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా తమ సోదాలు కొనసాగుతాయని ఈగల్ అధికారులు స్పష్టం చేశారు. పబ్బుల నిర్వాహకుల పాత్రపై కూడా విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ఈ ఘటన నేపథ్యంలో నగరంలోని పబ్‌లపై అధికారులు మరింత నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

## పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు




**హైదరాబాద, జనవరి 1:** ఏపీ, తెలంగాణా రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కురియడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహిర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కొస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2–3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు

**హైదరాబాద్, జనవరి 1:** న్యూఇయర్ వేడుకలు నగరంలో అంబరాన్నాంటాయి. చిన్నా ,పెద్ద అనే తాడాలేకుండా పటాకులు కాల్చి, స్వీట్లు పంచి 2026 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఆట, పాటలతో హోరెత్తించారు. ఇళ్లు, కాలనీ అంతాటా సందడి చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. బుధవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తనిఖీలు చేపట్టారు. కాగా, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు నమోదు చేశారు.నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి.



సంపాదకీయం

# అసెంబ్లీ ముందుకు నీటి తగాదాలు

గురువారం 2వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నీటి జలాలలపై మళల్‌ఈ పంచాయితీకి బిఆర్‌ఎస్‌ సిద్దం అవుతోంది. కృష్ణా,గోదావరి జలాల విషయంలో ఎపి ప్రభుత్వం, కేంద్రం అనుసరిస్తున్న తీరును ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా రేవంత్‌ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్‌ సర్కార్‌ కూడా నదీజలాల వాటా విషయంలో పదేళ్లుగా కెసిఆర్‌ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని నిలదీసేందుకు వ్యూహాలను సిద్దం చేసింది. మొత్తంగా మరోమారు అసెంబ్లీ వేదికగా నీటిమంటలు చూడబోతున్నాం. విభజన తరవాత రెండు రాష్ట్రాల్లో కలిసి పురోగించాలని అనుకున్నా..నీటి కయ్యాలతో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ నేతలు మంటలు పెట్టాలని చూస్తున్నారు. నదీ జలాలలను ఉపయోగించడంలో ఉమ్మడి ఎపిలో కాని, విడివడ్డాక కానీ పాలకులకు దూరదృష్టి లేకపోవడంతో రాజకీయాలు ముసురుకుంటున్నారు. వృధా జలాలలను కాపాడుకునే బదులు, ఇరు రాష్ట్రాల్లోనూ పాలకులు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలవరం పదేళ్లయినా పూర్తి కాలేదు. దీనిని ఇంకా సాగతీస్తున్నారు. జగన్‌ హయాంలో బటన్‌ నొక్కుడు, ప్యాలెల్‌లు కట్టడం, ఇసుక, మద్యం మాఫియాలతో గడిపారు. రాజధాని, పోలవరంలను పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే పద్దతిలో పోలవరం ఇతర ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల తదితర ప్రాజెక్టులతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్‌ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ఒక ఎత్తయితే దానిని నిర్వహించే స్థోమత లేకుండా లక్షల కోట్లు వృధా చేశారు. ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇలా దూరదృష్టి లేని పాలకుల వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి. పోలవరం-నల్లమల లింక్‌ ప్రాజెక్టు లక్ష్యం గోదావరి జలాలనే కాదు కృష్ణా జలాలను సైతం కొల్లగొట్టడమే అని ఇప్పుడు బిఆర్‌ఎస్‌ వాదిస్తోంది. అయితే గతంలో జగన్‌ సిఎంగా ఉండగా రాయలసీమను రతనాల సీమ చేస్తామని కెసిఆర్‌ అన్న మాటలను మరచిపోరాదు. ఇప్పుడు ఆ దిశగానే ఏపీ సర్కారు ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. పోలవరం-బనకచర్ల లింక్‌ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాదనల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్‌ఎస్‌ వాదనగా ఉంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి బనకచర్లకు దొడ్డిదారిలో నీటిని తరలించుకుపోతున్న ఏపీ.. అదే శ్రీశైలం బ్యాక్‌వాటర్‌ ఆధారంగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్ట్‌లోని ఓ భాగమైన నల్లమల సాగర్‌కు పోలవరం నుంచి నీటిని తరలించాలని పవ÷-లాన్‌చేసిందన్నది బిఆర్‌ఎస్‌ నేతల ఆరోపణగా ఉంది. అంతేకాదు భవిష్యత్తులో బనకచర్ల లింక్‌ను కూడా పూర్తి చేస్తామని చెప్పకనే చెబుతున్నది. ఇందులో భాగంగా 200 టీఎంసీలు తరలించాలనుకున్న ఏపీ.. ఇప్పుడు పీఎన్‌ లింక్‌లోనూ అంతే మొత్తంలో నీటిని తరలించుకు పోనున్నది. పీఎన్‌ లింక్‌ ప్రాజెక్టు డీపీఆర్‌ తయారీకి ఇప్పటికే టెండర్లను పిలిచింది. లింక్‌లో భాగంగా పోలవరం కుడికాలువ నుంచి మొదటిదశలో ప్రకాశం బరాజ్‌కు, రెండో దశలో ప్రకాశం బరాజ్‌ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలించాల్సి ఉంటుంది. ప్రకాశం బరాజ్‌ నుంచి జలాలను ఈ రిజర్వాయర్‌కు తరలించే కాలువ నాగార్జునసాగర్‌ కుడికాలువను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్‌ కుడికాలువ దాదాపు 202 కి.మీ పైగా ఉంటుంది. అందులో 80 కి.మీ పాయింట్‌ వద్ద పీఎన్‌ లింక్‌ కెనాల్‌, సాగర్‌ కుడికాలువలు కలుస్తాయి. ఏపీ సర్కారు గతంలోనే కుడికాలువను ఆ పాయింట్‌ నుంచి మరింత విస్తరించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానిస్తామని వెల్లడించిందన్నది బిఆర్‌ఎస్‌ వర్గాలు చేస్తున్న వాదన. నిజానికి ఇదంతా వృధా జలాల ఉపయోగమే అని ఎపి వాదిస్తోంది. ప్రస్తుతం మాత్రం పీఎన్‌ లింక్‌ కెనాల్‌ను సాగర్‌ కుడికాలువతో కలుపబోమని, అక్విడెక్ట్‌ ద్వారా జలాలను తరలిస్తామని చెబుతున్నది. పరిమితులకు మించి పోలవరం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు కాలువల తదితర నిర్మాణాలు, వివిధ ప్రాజెక్టులతో చేసిన అనుసంధానాల వల్ల ఎపి జలదోపిడీ చేస్తున్నా అధికార కాంగ్రెస్‌ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణ. భవిష్యత్‌లో గోదావరి జలాలనే కాదు సాగర్‌ నుంచి కృష్ణా జలాలను కూడా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించే అవకాశమున్నది. ప్రస్తుతం బొల్లాపల్లి రిజర్వాయర్‌ను 173 టీఎంసీలతో చేపడుతున్నా, భవిష్యత్‌లో 400 టీఎంసీలకు పెంచుకునే వెసులుబాటు ఉందని అంటోంది. బొల్లాపల్లితో అనుసంధానిస్తే కృష్ణాకు సంబంధించి అతిపెద్ద రిజర్వాయర్‌ ఏపీకి అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే పీఎన్‌ లింకుతో అనుసంధానించేందుకు ఏపీ లోపాయికారీగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. సూటిగా చెప్పాలంటే కృష్ణా జలాలకు సాగర్‌ నుంచి కూడా గండికొట్టే అవకాశం ఏపీకి దక్కుతుందని బిఆర్‌ఎస్‌ వాదనగా ఉంది. ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే గాకుండా నిలదీయాలన్నది బిఆర్‌ఎస్‌ వ్యూహంగా ఉంది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా ఏపీ ఏటా కేటాయింపులకు మించి కృష్ణా జలాల దోపిడీకి పాల్పడుతున్నది. చెన్నైవాసుల దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ రాష్ట్రం 5 టీఎంసీల చొప్పున 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టాయి. మిగుల జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహాన్ని తలపెట్టడం మొదలుపెట్టింది. ఉమ్మడి పాలకులు కృష్ణా జలాలను జలదోపిడీకి తెరలేపారన్నది వాదన. ఇప్పటివరకు శ్రీశైలం నుంచే కృష్ణాజలాలను కొల్లగొడుతున్న ఏపీ, ప్రస్తుతం సాగర్‌ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేందుకు సిద్ధమైందన్న వాదనతో బిఆర్‌ఎస్‌ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో అటు అధికార, విపక్షాల మధ్య నీటి మంటలు చెలరేగనున్నాయి.

# బంగ్లాలో హిందువులపై ఆగని దాడులు

## మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మరో వ్యక్తి

**ఢాకా, జనవరి 1:** బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణ కాండలు ఆగటం లేదు. కొంతమంది మతోన్మాదులు టార్గెట్‌ చేసి మరీ హిందువులపై దాడులు చేసి చంపేస్తున్నారు. నెలలో నలుగురు హిందువులపై దాడులు జరగటం అక్కడి హిందువులను తీవ్రంగా భయపెడుతోంది. డిసెంబర్‌ 16వ తేదీన ఓ బట్టల ఫ్యాక్టరీలో పని చేస్తున్న దీపు చంద్రదాస్‌ అనే యువకుడు మతోన్మాదుల దాడికి గురయ్యాడు. అతడితో పాటు పని చేస్తున్న వారే దారుణానికి ఒడిగట్టారు. కొట్టి చంపేసి, చెట్టుకు వేలాడదీసి కాల్చేశారు. దైవ దూషణకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఈ ఘోరం చేశారు. ఈ సంఘటన జరిగిన వారం రోజులకే రాజ్‌భరీలోని హోసయ్‌దంగ గ్రామానికి చెందిన 29 ఏళ్ల అమ్రిత్‌ మండల్‌ అలియాస్‌ సామ్రాట్‌ అనే యువకుడిని



మతోన్మాదులు దారుణంగా కొట్టి చంపేశారు. దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఈ ఘోరానికి ఒడిగట్టారు. 29వ తేదీన సైల్‌హెట్‌ సదర్‌ కాదిర్‌పురకు చెందిన భజేంద్ర బిశ్వాస్‌ అనే 40 ఏళ్ల వ్యక్తి తనతో పాటు పని చేసే యువకుడి చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. ఆ యువకుడు భజేంద్రను తుపాకితో కాల్చి చంపేశాడు. పొరపాటున తుపాకీ పేలటంతో ఈ దారుణం జరిగిందని పోలీసులకు చెప్పాడు.మూడు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో సంఘటన జరిగింది. డిసెంబర్‌ 31వ తేదీన ఖోకన్‌ దాస్‌ అనే హిందూ వ్యక్తి మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. ఆస్పత్రి బెడ్‌పై ప్రాణాలతో పోరాడుతూ ఉన్నాడు. షరియాత్పూర్‌ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. నిన్న రాత్రి ఖోకన్‌ దాస్‌ ఇంటికి వెళుతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ఓ గ్యాంగ్‌ అతడిపై కత్తులతో దాడి చేసింది. విచక్షణా రహితంగా పొడిచేసింది. తర్వాత అతడిపై గ్యాంగ్‌ సభ్యులు కిరోసిన్‌ పోసి నిప్పంటించారు. అక్కడినుంచి పారిపోయారు. స్థానికులు అతడ్ని గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# అండర్‌ వరల్డ్‌ డాన్‌ ఇంట్లో సోదాలు

## మనీలాండరింగ్‌ కేసులో ఈడీ దాడులు

### భారీగా లెక్క చూపని బంగారం, వజ్రాలు, నగదు పట్టివేత

**న్యూఢిల్లీ, జనవరి 1:** మనీలాండరింగ్‌ కేసుకు సంబంధించి స్వర్వప్రియ విహార్‌ ప్రాంతంలో ఉన్న అండర్‌ వరల్డ్‌ డాన్‌ ఇందర్జీత్‌ సింగ్‌ యాదవ్‌, అతని అనుచరుల ఇండ్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్‌ డైరెక్టరేట్‌ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో కళ్లు చెదిరేలా డబ్బులు, బంగారు నగలు బయటపడ్డాయి. లెక్కల్లో చూపించని రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వజ్రాలు ఉన్న సూట్‌కేసు,35 కోట్ల రూపాయల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ మొత్తం కలిపి సుమారు రూ.48 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఈడీ తెలిపింది. ప్రస్తుతం అమన్‌ కుమార్‌, ఇందర్జీత్‌ సింగ్‌ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో ఇంద్రజీత్‌ ప్రైవేట్‌ పైనాన్షియర్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ డబ్బులు కూడబెట్టినట్లు సమాచారం. ఇందర్జీత్‌ సింగ్‌ జంఇ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సోదాల సందర్భంగా డబ్బును లెక్కించడానికి బ్యాంక్‌ అధికారులు కౌంటింగ్‌ మిషన్‌ తెప్పించినట్లు తెలుస్తుంది. సందర్జీత్‌ యాదవ్‌, అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15కి పైగా ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నాడన్న కారణంగా ఆయుధాల చట్టంతో పాటు ఇతర కేసులు నమోదు చేసి, చార్జిషీట్లు కూడా దాఖలు చేశారు అధికారులు. ప్రస్తుతం ఈ డబ్బుల, నగలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్‌ మీడియాలో వైరల్‌ అవుతున్నాయి.





# రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం

## 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ సీజ్‌

**జయపుర, జనవరి 1:** రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్‌ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్‌ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు. అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ప్లోజివ్‌ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్‌ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# తిరుమల లడ్డూకు భలే గిరాకీ

**తిరుమల, జనవరి 1:** గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు తితిదే తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్‌ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది. ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు తితిదే తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది.

# ముంబైలో భారీగా బంగారం స్వాధీనం

## ఇద్దరు విదేశీ మహిళల వద్ద 32.79 కేజీల బంగారం పట్టివేత

**ముంబై, జనవరి 1:** నగరంలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని కస్టమ్స్‌ అధికారులు పట్టుకున్నారు. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు మహిళా ప్రయాణికుల నుంచి దాదాపు 32.79 కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.19.15 కోట్లు ఉంటుందని కస్టమ్స్‌ అధికారులు వివరించారు. ఆఫ్రికన్‌ దేశాల నుంచి ఈ ఇద్దరు మహిళలు వచ్చారని చెప్పారు. వీరిద్దరు వేర్వేరుగా విదేశాల నుంచి వచ్చారన్నారు. ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో దిగిన వీరు.. తీరు అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రయాణికులను అదుపులోకి తీసుకుని.. తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. సదరు మహిళల లోదుస్తులతోపాటు లగేజీలో భారీగా బంగారం దాచినట్లు గుర్తించామని కస్టమ్స్‌ అధికారులు వివరించారు. వీరిద్దరిని అరెస్ట్‌ చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి.. విచారిస్తున్నామని కస్టమ్స్‌ అధికారులు చెప్పారు.



# కొత్త ఏడాదిలోనూ ధరల పరుగు

## స్వల్పంగా పెరిగిన బంగారం..తగ్గిన వెండి



**హైదరాబాద, జనవరి 1:** కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్‌ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది. గుడ్‌ రిటర్న్స్‌ వెబ్‌సైట్‌ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్‌ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్‌ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది. వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్‌ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్‌ పెంచుతున్నాయని మార్కెట్‌ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడింగ్‌ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.

# భారత ఉద్యోగులకు అమెజాన్‌ ఊరట

## హెచ్‌-1బీ వీసాల ఆలస్యం..

### మార్చి వరకు వెసలుబాటు

**న్యూ ఢిల్లీ, జనవరి 1:** హెచ్‌-1బీ వీసా అపాయింట్‌మెంట్‌ కోసం వేచి చూస్తూ భారత్‌లో ఉండిపోయిన తమ ఉద్యోగులకు అమెజాన్‌ ఊరట కలిగించే విషయం చెప్పింది. ఆరు రోజుల ఆఫీసు నిబంధనను సడలించి, మార్చి వరకు రిమోట్‌గా పనిచేసేందుకు వెసులుబాటు కలిగించింది. ఇందుకు కొన్ని షరతులు విధించినట్లు సమాచారం. ఈ మేరకు సంబంధిత ఉద్యోగులకు అడ్వైజరీ పంపినట్టు తెలిసింది. హెచ్‌-1బీపై అమెరికాలో పనిచేస్తూ వివిధ కారణాలతో భారత్‌ వచ్చిన అమెజాన్‌ ఉద్యోగులు.. వీసా అపాయింట్‌మెంట్‌లో జాప్యం కారణంగా ఇక్కడే ఉండిపోయారు. ఇలా డిసెంబర్‌ 13 నాటికి భారత్‌కు వచ్చి, రీషెడ్యూల్‌ వీసా అపాయింట్‌మెంట్‌ కోసం వేచిచూస్తున్న ఉద్యోగులకు ఈ ఏడాది మార్చి 2 వరకు ఇంటి నుంచే పని చేసుకునేందుకు అమెజాన్‌ అనుమతి ఇచ్చింది. ఈ సమయంలో కోడింగ్‌, సాఫ్ట్‌వేర్‌ టెస్టింగ్‌, సంబంధిత వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకోవడం లేదా కస్టమర్లతో మాట్లాడటం వంటివి చేయకూడదని స్పష్టంగా పేర్కొన్నట్లు సమాచారం. వీటితోపాటు భారత్‌లో ఉన్న అమెజాన్‌ కార్యాలయాలకు వెళ్లకూడదని ఆదేశించింది. హెచ్‌-1బీ వీసా అపాయింట్‌మెంట్‌లో జాప్యం కారణంగా అమెజాన్‌తో పాటు గూగుల్‌, యాపిల్‌, మైక్రోసాఫ్ట్‌ వంటి టెక్‌ దిగ్గజాలు సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వీసా రీ-ఎంట్రీ ప్రక్రియకు నెలల సమయం పట్టే అవకాశం ఉందని, అందుకే అమెరికాను వీడి బయటకు వెళ్లొద్దని గూగుల్‌ ఇటీవల తన ఉద్యోగులకు సూచించిన విషయం తెలిసిందే.



# రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

భూములను 22 ఏ నిషిద్ధ జాబితా నుంచి తొలగిస్తున్నామని ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. స్వతంత్ర సమరయోధులు, సైనిక ఉద్యోగులకు భూములు, ప్రైవేటు పట్టా భూములు, రాజకీయ బాధితులకు చెందిన భూములను 22 ఏ జాబితా నుంచి తొలగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధిత పత్రాలు ఉంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. ప్రైవేట్ భూములు 22ఏ లో ఉండేందుకు వీల్లేదని, ప్రయివేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు సుమోటోగా తొలగించాలని ఆదేశించామని వెల్లడించారు. రాజకీయ బాధితులకు కేటాయించిన భూములను కూడా 22 ఏ నుంచి తొలగించనున్నట్లు మంత్రి అనగాని తెలిపారు. మాజీ సైనికుల భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ సరిపోతుందని, 10(1)రిజిస్టర్, అడంగల్స్, ఎస్ఎఫ్ఎలాంటి పాత రెవెన్యూ రికార్డులు సహా ఎసైన్మెంట్ రిజిస్టర్లు, డీఆర్ దస్త్రాలు ఉన్నా 22 ఏ నుంచి తొలగించనున్నట్లు తెలిపారు. రికార్డ్ ఆఫ్ హోల్డింగ్స్, రిజిస్ట్రేషన్ పత్రాల్లో ఏదోకటి ఉన్నా 22 ఏ నుంచి తొలగిస్తామని తెలిపారు. 8 ఏ రిజిస్టర్లు, డీకేటీ పట్టాల్లో ఏదైనా ఒకటి ఉన్నా, , దాదాపు 8 రకాల నిర్దేశిత ప్రతాల్లో ఏ ఒక్కటి ఉన్నా 22 ఏ నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.

### 2నెలల్లో ఫ్రీ హోల్డ్ భూములపై నిర్ణయం...

మిగిలిన 4 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి రెండు నెలల్లోగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు. గత వైఎస్సార్సీపీ సర్కారు భూముల విషయంలో అస్తవ్యస్తంగా



చేసిందన్న ఆయన గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం సరిదిద్దు తోందని తెలిపారు. రైతులకు, భూ యాజమానుల హక్కులు రక్షించ డమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్య మని అన్నారు. 2 నెలల్లో ఫ్రీ హోల్డ్ భూములపై జీవో ఎం సానుకూల నిర్ణయం తీసు కుంటు ందని పేర్కొన్నారు. ఫిబ్ర వరి నుం చి ఫ్రీ హోల్డ్ అమలు చేసేలా జీవోఎం నిర్ణయం తీసుకుం టుందని తెలిపారు. ఇదిలా ఉండగా నేటి నుంచి రాజముద్ర తో ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారం నుంచి రెవెన్యూ సిబ్బంది ఇంటింటికీ వచ్చి కొత్త పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తారని వెల్లడించారు. శుక్రవారం నుంచి 21 లక్షల 80 వేల కొత్త క్యూఆర్ కోడ్ పాస్బుక్లను ఈ నెల 9వ తేదీవరకు పంపిణీ చేస్తామని తెలిపారు. భూముల విష యంలో తప్పు జరిగిం దని తేలితే తప్పు చేసిన అధికారులపై చర్య లు తీసుకుంటామని వెల్ల డించారు. భూముల అక్ర మాల నివారణకు ప్రత్యేకంగా యాప్ను తీసుకువస్తున్నామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. యజమాని భూమికి సంబంధించి సర్వే నెంబర్తో ఆధార్ లింక్ చేస్తున్నట్లు వివరించారు. పరిష్కరించలేని వ్యక్తిగత సమ స్యలు ఎక్కువగా గ్రీవెన్స్ లో వస్తున్నాయని, ఓవర్ వర్కోడ్ వల్లే తహసి ల్దార్ కార్యాల యాల్లో ప్రజలకు సకాలంలో సేవలు అందించలేక పోతు న్నారని తెలి పారు. వీలైనంత త్వరగా పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు.

### ఈ ఏడాది భూ నామ సంవత్సరం

ఈ ఏడాది భూ నామ సంవత్సరం అని ఈఏడాదిలో గతం లో భూ అక్రమాలకు పాల్పడిన వారందరూ ఫ లితం అను భవిస్తారని మంత్రి అనగాని అన్నా రు. గత ఏడాది నకిలీ మద్యం నామ సంవ త్సరంగా సాగిందని, నకిలీ మద్యం కేసులో ఉన్న వ్యక్తులంతా జైలుకెళ్లారని, ఈ ఏడాది భూ అక్ర మార్కుల వంతని స్పష్టం చేశారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగుల పనితీరును మెరుగు పర్చేందుకు అనేక చర్యలు చేపట్టామని త్వరలో తనతోపాటు ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు వెల్లడిం చారు. ఇక డబుల్ రిజిస్ట్రేషన్లను ఏమాత్రం ఉపేక్షించేది లేదని నకిలీ రిజిస్ట్రేష న్లను రద్దుచేసే అధికారం కలెక్టర్లకు ఇచ్చినట్లు తెలిపారు. రెవెన్యూ శాఖలో సాంకేతికతను వినియోగిస్తున్నామని ఏఐ, బ్లాక్చైన్ టెక్నాలజీని వినియోగించి భూవివాదాలను జీరో స్థాయికి తీసుకువ చ్చేలా కృషి చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# నంద్యాల జిల్లాలో దారుణ ఘటన

## ముగ్గురు బిడ్డలను కడతేర్చి తండ్రి ఆత్మహత్య



**నంద్యాల :** కడుపున పుట్టిన పిల్లలను తల్లిదండ్రులు ఎంతో అపురూపంగా చూసుకుంటారు. అలాంటిది ఓ తండ్రి మాత్రం పిల్లల విషయంలో ఎంతో కర్కశంగా ప్రవర్తించాడు. తన రెక్కల కింద దాచుకోవాల్సిన చిన్నారులను తనే పొట్టనబెట్టుకున్నాడు. ఆపై అతడూ దారుణానికి పాల్పడ్డాడు. నంద్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. నంద్యాల జిల్లా తొడుములదిన్నెలో దారుణం జరిగింది. కన్నబిడ్డలను అతి కిరాతకంగా చంపేశాడో తండ్రి. తన ముగ్గురు పిల్లలను కడతేర్చిన తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చనిపోయిన ముగ్గురు చిన్నారులు కావ్య(7), ధ్యానేశ్వరి(4), గగన్(2)లుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అసలు ముగ్గురు చిన్నారులను తండ్రి ఎందుకు చంపేశాడు? ఇందుకు గల కారణాలు ఏంటి? కుటుంబ కలహాలు ఏమన్నా ఉన్నాయా? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# న్యూయార్క్ సిటీ మేయర్గా మామ్దానీ ప్రమాణం

## ఖురాన్ చేతపట్టి ప్రమాణం చేసిన జోహ్రాన్

**న్యూయార్క్ :** అమెరికాలోని న్యూయార్క్ సిటీ మేయర్గా జోహ్రాన్ మామ్దానీ బుధవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. చరిత్రాత్మకమైన మన్హట్టన్ సబ్వే స్టేషన్ వద్ద ప్రమాణ స్వీకారం చేశారు. ఖురాన్ గ్రంథంపై చేయి వేసి ఆయన ప్రమాణం చేశారు. మేయర్గా ప్రమాణ స్వీకారం చేపట్టడాన్ని గౌరవంగా, జీవితకాల అవకాశంగా భావిస్తున్నట్లు మామ్దానీ తెలిపారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటా జేమ్స్ ప్రమాణం చేయించారు. న్యూయార్క్ సిటీకి తొలి ముస్లిం మేయర్గా మామ్దానీ నిలిచారు. ఓల్డ్ సిటీ హాల్ సబ్వే స్టేషన్ వద్ద ప్రమాణస్వీకార కార్యక్రమం జరగడం గమనార్హం. భారతీయ మూలాలు ఉన్న మామ్దానీ ఆఫ్రికాలో జన్మించారు. న్యూయార్క్ సిటీకి మేయర్గా అతిపిన్న వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశారు. మామ్దానీ వయసు 34 ఏళ్లు. ఫ్రీ చైల్డ్కేర్, ఫ్రీ బస్సులు లాంటి ఎన్నికల హామీలు చేశారాయన. ఉగాండా రాజధాని కంపాలాలో మామ్దానీ జన్మించారు. ఫిల్మ్మేకర్ మీరా నాయర్, మహమూబ్ మామ్దానీ దంపతులకు ఆయన పుట్టారు. జోహ్రాన్ ఏడేళ్ల వయసు ఉన్నప్పుడు కుటుంబం న్యూయార్క్కు వలస వెళ్లింది. 2018లో అమెరికా పౌరుడిగా ఆయనకు గుర్తింపు వచ్చింది. డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థుల తరపున రాజకీయ ప్రచారం నిర్వహించారు. జోహ్రాన్ భార్య రమా దువానీ.

# రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు

## నూతన సంవత్సర వేడుకల ప్రభావంతో..

## రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం విక్రయం

**అమరావతి:** రాష్ట్రంలో డిసెంబర్ నెలలో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. అధికారిక గణాంకాల ప్రకారం డిసెంబర్ 1 నుంచి 31 వరకు మొత్తం మద్యం అమ్మకాలు సుమారు రూ. 2,767 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది డిసెంబర్ 2024లో ఇవి రూ. 2,568 కోట్లు ఉండగా, ఈసారి సుమారు 8 శాతం వృద్ధి నమోదైంది. ప్రత్యేకంగా డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో అమ్మకాలు భారీగా జరిగాయి. ఈ మూడు రోజుల్లో మాత్రమే 2025లో సుమారు రూ. 543 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అదే కాలంలో 2024లో అమ్మకాలు రూ. 336 కోట్లు మాత్రమే ఉండటం గమనార్హం. నూతన సంవత్సర వేడుకలు, సెలవులు ఇందుకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు. జిల్లాల వారీగా చూస్తే విశాఖపట్నం జిల్లా డిసెంబర్ నెలలో అత్యధికంగా సుమారు రూ. 178.6 కోట్లు అమ్మకాలతో అగ్రస్థానంలో నిలిచింది. తర్వాత తిరుపతి జిల్లా సుమారు రూ. 169.4 కోట్లు, ఎన్టీఆర్ జిల్లా సుమారు రూ. 155.4 కోట్లు అమ్మకాలతో ముందంజలో ఉన్నాయి. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లా సుమారు రూ. 30.7 కోట్లు, పార్వతీపురం మన్యం జిల్లా సుమారు రూ. 35.4 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లా సుమారు రూ. 65 కోట్లు మాత్రమే అమ్మకాలతో తక్కువ స్థాయిలో నిలిచాయి.

# భారీగా పెరిగిన ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయలు ధరలు

**న్యూఢిల్లీ :** విమానాల్లో వినియోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలను ప్రభుత్వరంగ చమురు కంపెనీలు భారీగా తగ్గించాయి. విమానయాన రంగానికి ఊరట కల్పిస్తూ ఏటీఎఫ్ ధరలో 7.3 శాతం మేర కోత పెట్టాయి. అదే సమయంలో కమర్షియల్ సిలిండర్ ధరలను రూ.111 చొప్పున పెంచాయి. నెలవారీ మదింపులో భాగంగా అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలు ఈ ధరల సవరణ చేపట్టాయి. పెరిగిన ధరలు నేటినుంచే అమల్లోకి రానున్నాయి. ధరల సవరణ తర్వాత దిల్లీలో ఏటీఎఫ్ ధర కిలో లీటరుకు రూ.7,353.75 తగ్గి రూ.92,323.02కి చేరింది. అక్టోబర్, నవంబర్, డిసెంబర్లలో వరుసగా మూడుసార్లు ఏటీఎఫ్ ధరలను పెంచుతూ వచ్చాయి. చమురు కంపెనీల తాజా నిర్ణయంతో విమానయాన సంస్థలపై ఆర్థికంగా భారం తగ్గనుంది. విమానాలు నడిపేందుకు అయ్యే మొత్తం ఖర్చులో ఏటీఎఫ్దే 40 శాతం వాటా. స్థానిక ట్యాక్సుల కారణంగా ఏటీఎఫ్ ధర దేశంలోని ఒక్కో నగరంలో ఒక్కోలా ఉంటుంది. మరోవైపు 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధరను చమురు కంపెనీలు రూ.111 చొప్పున పెంచాయి. తాజా నిర్ణయంతో దిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1,691.50కి చేరింది. గత రెండు నెలలుగా ఈ ధరలను చమురు కంపెనీలు తగ్గించుకుంటూ వచ్చాయి. ధరల పెంపు నిర్ణయంతో హోటళ్లు, రెస్టరంట్లపై భారం పడనుంది. అదే సమయంలో ఇంట్లో వాడే ఎల్పీజీ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పూ లేదు. చివరిసారిగా 2025 ఏప్రిల్లో రూ.50 చొప్పున పెంచాయి. అంతర్జాతీయ ధరలు, రూపాయి మారకం విలువ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఐఓసీ, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం ఏటీఎఫ్, ఎల్పీజీ ధరలను ప్రతినెలా ఒకటో తేదీన సవరిస్తుంటాయి.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఏపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ ? వన్యప్రాణి సంఘ-ర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

# తిరుమల లడ్డూకు భలే గిరాకీ

## భారీగా పెరిగిన ప్రసాదం అమ్మకాలు

**తిరుమల :** గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు తితిదే తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది. ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు తితిదే తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది. శ్రీవారి పోటులో 700 మంది సిబ్బంది రెండు షిఫ్టుల్లో శ్రమిస్తూ నియమ, నిష్ఠలతో ప్రసాదాలను తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో లడ్డూ నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తితిదే పేర్కొంది.

# కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ అక్కసు

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ.. అలాగే దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నామని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని.. ప్రభుత్వంలో తానూ భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని... చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఒడి ద్వారా రూ.10,090 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకి రూ.వెయ్యి కోట్లకి పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే దీపం పథకం - 2 ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామని.. ఇందుకోసం ప్రభుత్వం రూ.2684 కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా ఫించన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేసిందన్నారు. అన్నా క్యాంటీన్లని గత ప్రభుత్వం రద్దు చేసిందని.. పేద, నిరుపేదలకి ఆహారం లేకుండా చేశారన్ ÷ర్ అయ్యారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల మందికి భోజనాలు అందాయని.. త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు.

# వైకాపా కంటే మావోలు బెటర్: కళా వెంకట్రావ్

**విజయనగరం :** వైసీపీ నేతల కంటే మావోయిస్టులే నయం అంటూ చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు మండిపడ్డారు. నక్సల్స్ సిద్ధాంతం కోసం పోరాడితే, వైసీపీ నాయకులకు సిద్ధాంతమే లేదు. కేవలం బెదిరింపులకు పాల్పడడమే వారి లక్ష్యం కళా వెంకటరావు ధ్వజమెత్తారు. విజయనగరం జడ్పీ అతిథి గృహంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణపై నిప్పులు చెరిగారు. పీపీపీ పద్ధతిలో వైద్య కళాశాలల నిర్మాణ, నిర్వహణకు ముందుకు వచ్చిన వారిని, అభివృద్ధి పనులు చేయడానికి ఆసక్తి చూపుతున్న కాంట్రాక్టర్లను బెదిరిస్తూ రాజ్యాంగేతర శక్తులుగా తయారయ్యారని మండిపడ్డారు.

# మండల విద్యాధికారిగా రాజగోపాల్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**రాయపోలు, జనవరి 1:** రాయపోలు మండల నూతన విద్యాధికారిగా ఎస్.రాజగోపాల్ రెడ్డి గురువారం అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన సత్యానారాయణ రెడ్డి బుధవారం పదవీ విరమణ చేయడంతో, రామారం ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎస్. రాజగోపాల్ రెడ్డిని మండల విద్యాధికారిగా నియమించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించడంతో పాటు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమన్వయంతో సమగ్ర విద్యా అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ పలువురు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు నూతన మండల విద్యాధికారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**కొత్తగూడెం జనవరి1( సమయం న్యూస్) :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కట్టుబాటుగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా ఆర్టీఏ అధికారి జోషి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనోహర్, వెంకట పుల్లయ్య, రవాణాశాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దుబ్బాక అభివృద్ధికి చిరస్మరణీయ నాయకుడు



-- చెరుకు ముత్యంరెడ్డి

**రాయపోల్,జనవరి 1:** దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన దివంగత మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి ప్రజాసేవనే రాజకీయ ధ్యేయంగా భావించిన ఆదర్శ నాయకుడని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు తప్పెట సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రం రాయపోల్ లో 84 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలను అధికార సాధనగా కాకుండా సేవాభావంతో నిర్వర్తించిన ఆయన, సాధారణ కుటుంబం నుంచి వచ్చి సాధారణ ప్రజల మధ్యే జీవిస్తూ వారి కష్టసుఖాలను పంచుకున్నారన్నారు. రోడ్లు, తాగునీరు, సాగునీటి వసతులు, విద్య, ఆరోగ్యం వంటి కీలక రంగాల్లో ఆయన చేసిన కృషి దుబ్బాక అభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచిందన్నారు. ప్రజల సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారం దాకా నడిచిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. భౌతికంగా ఆయన మన మధ్య లేనప్పటికీ, ఆయన సేవలు, ఆశయాలు, సూర్తి దుబ్బాక ప్రజల గుండెల్లో ఎప్పటికీ జీవించి ఉంటారన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు బాకీ మల్లేశం, పాల రామాగౌడ్, కిష్టారెడ్డి, లక్మ రెడ్డి, యాదవరెడ్డి, యాదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ స్వామి, నర్సింలు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నవీన ఆదర్శ హైస్కూల్ లో నూతన సంవత్సర 2026 వేడుకలు..




**కొడంగల్ మున్సిపల్, జనవరి,01(సమయం న్యూస్) :** కొడంగల్ నవీన ఆదర్శ హైస్కూల్ లో నూతన సంవత్సర 2026 వేడుకలు.. గుడ్ బాయ్ టు 2025.వెల్కమ్ టు 2026.విద్యార్థులను కూర్చోబెట్టి ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిపారు విద్యార్థులు ఉపాధ్యాయ బృందం కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. నూతన సంవత్సరం కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ప్రిన్సిపల్ డివి నరేష్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు. శ్రేయోభిలాభిలాషులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమిష్టిగా రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం

- ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి.
- ట్రాఫిక్ రూల్స్ వాహనదారులు. ప్రజలు పాటించాలి..
- పెద్ద ఎత్తున అవగాహన ప్రజలకు కల్పించాలి.




**కరీం నగర్ జనవరి 1( సమయం న్యూస్). :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ప్రారంభం సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే కరీంనగర్ జిల్లాలో సమిష్టిగా అందరం కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పిలుపునిచ్చారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ రోడ్డు మాసోత్సవం సందర్భంగా గురువారం రవాణా శాఖ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి ఎక్సైజ్ పోలీసులు నేషనల్ హైవే తోపాటు వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించేలా పెద్ద ఎత్తున అవేర్నెస్ తీసుకురావాలని పేర్కొన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తద్వారా వారి తల్లిదండ్రులకు వివరించేలా చూడాలని చెప్పారు. ఇందుకు ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యము జాగ్రత్తగా అతివేగము డ్రంకన్ డ్రైవ్ మొబైల్ ఫోను మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడపవద్దని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో అధికారులు విద్యార్థులను విస్తృతంగా భాగస్వాములు చేయాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రవాణా శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వాహనాల్లో ప్రయాణించేటప్పు డు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీష న్‌లో ఉన్న వాహనాలనే నడపాలన్నారు. ఈ సందర్భంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీ పోస్టర్లు కరపత్రాలను అదనపు కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిటిసి పురుషోత్తం డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్టీసీ ఎక్సైజ్ ఆర్ అండ్ బి నేషనల్ హైవేస్ తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ



**మెదక్ జనవరి 1( సమయం న్యూస్). :** కొత్త సంవత్సరంను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు మరియు వాళ్ళ సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మరియు పెద్ద ఎత్తున దుప్పట్లు అందించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, కార్యాలయ సిబ్బంది కలిసి విద్యార్థుల చలి నుండి రక్షణ పొందే దుప్పట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు. సమష్టి కృషితో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లురాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా 2025 సంవత్సరంలో సాధించిన పురోగతి, మిగిల్చిన మధురస్మృతులు మరియు విజయాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ, వాటి సాధన కోసం అంకితభావంతో కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరికీ కలెక్టర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కొత్త సంవత్సరం 2026 జిల్లావాసులందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలు చేపట్టిన ప్రతి కార్యం నిర్విఘ్నంగా విజయవంతం కావాలని, సమష్టి కృషితో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు అధిరోహించి, రాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం మరింత ఉత్సాహంతో అధికారులు పనిచేసి... ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి గడపకు చేరేలా చూడాలన్నారు. నూతన సంవత్సరం అందరికీ కొత్త ఆశలు, నూతన ఉత్సాహం, మరిన్ని విజయాలను అందించాలని కలెక్టర్ తన సందేశంలో పేర్కొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు.

- ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS




**వికారాబాద్,జనవరి,01,01(సమయం న్యూస్) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ కుటుంబం మొత్తం ఒక కుటుంబంలా ఐక్యంగా ఉండాలని, పరస్పర సహకారం, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, 2025 సంవత్సరంలో ఎన్నికల బందోబస్తు, కేసుల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రత చర్యల అమలులో జిల్లా పోలీస్ సిబ్బంది చూపిన అంకితభావం, సమర్థత అభినందనీయమని తెలిపారు. ప్రత్యేకించి క్లిష్ట పరిస్థితుల్లోనూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించిన అధికారులను, సిబ్బందిని ప్రశంసించారు. 2026 సంవత్సరంలో కూడా అదే ఉత్సాహం, నిబద్ధతతో పని చేస్తూ, కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ టూల్స్, సైబర్ అవగాహనను మరింత విస్తృతంగా ఉపయోగించి నేరాలను నియంత్రించాలని సూచించారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన, వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, పోలీస్ వ్యవస్థపై విశ్వాసం మరింత పెంచేలా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్ గారు ఇతరులు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు.






**హైదరాబాద్ జనవరి1( సమయం న్యూస్) :**

ఆంగ్ల నూతన సంవత్సరం మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ భవన్ లో కేటీఆర్ ను కలిసి పుష్పగుఛరే అందజేసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాజీమంత్రి హరీష్ రావు ను నానక్ రామ్ గూడ లోని నివాసంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుఛరే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు.

**జనవరి జనవరి 1( సమయం న్యూస్).:** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు, నూతన సంవత్సరం సందరరేగా గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కలెక్టర్ కు నోటు పుస్తకా లు, పూల మొక్కలు, పుష్ప గుచ్చాలను అందించారు. మిఠాయిలు తినిపించి, కేకులు కట్ చేశారు. పలు శాఖల, ఉద్యోగ సంఘాలకు చెందిన డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులకు ఉ ద్యోగులకు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత సంవత్సరం ఉద్యోగులందరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, జిల్లా ప్రగతిలో కీలక ప్రాత్ర పోషించారని తెలిపారు. ఈ ఏడాదిలో కూడా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ తో పాటు, రెవెన్యూ, పంచాయతీ, జిల్లా పరిషత్, విద్య, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ, ఖజానా, వ్యవసాయ, గ్రామీణాభివ ృద్ధి, ప్రణాళిక, పౌర సరఫరాల, యువజన క్రీడల, భూ కొలతల శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) 2026 డైరీ, కాలమాలని ఆవిష్కరణ

**బొంరస్ పేట,మండలం,జనవరి,01(సమయం న్యూస్) :** స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం బొంరస్ పేట ఆవరణలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి ఉపాధి హామీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ నర్సిములు గౌడ్ కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున్, మండల విద్యాధికారి ఎన్ హరిలాల్, జిహెచ్ఎం రవీందర్ గౌడ్ చేతుల మీదుగా 2026 సంవత్సర డైరీ, కాలమానినీ, అధ్యాపకదర్శిని,వాల్ స్టిక్కర్లను. ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని శు భాకాంక్షలు తెలియజేశారు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని అన్నారు. మండల అధ్యక్షులు గౌరారం గోపాల్ మాట్లాడుతూ డైరీలో ఉ పాధ్యాయ సర్వీసు నిబంధనలు మరియు ప్రభుత్వ జీవోల గురించి ఈ హ్యాండ్‌బుక్‌లో వివరణాత్మక విద్యా సంబంధిత పూర్తి సమాచారం ఉంటుందని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనేవిడుదల చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని,తక్షణమే పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని ఫిట్మెంట్ ప్రకటించాలని,ప్రభుత్వ పాఠశాలల, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం యుటిఎఫ్ రాజిలేని పోరాటం చేస్తుందని అన్నారు. రిటైర్డ్ ఉ పాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వీరేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములు గౌడ్ మహంతిపూర్ సర్పంచ్ నాస్కన్పల్లి మాజీ సర్పంచ్ కాశప్ప తుంకమెట్ల పాఠశాల కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్, ఐఆర్పి వేణుగోపాల్ పార్టీ నాయకులతో పాటు మండల ప్రధాన కార్యదర్శి అల్లిముద్దీన్ జిల్లా నాయకులు శివరాజ్, సర్దార్ నడిమింటి మల్లేష్ మండల కార్యదర్శి ముదాసిర్ నరేందర్ గౌడ్ ,మోహన్ ,సిరాజ్ మహిళా కార్యదర్శి లక్ష్మీ, ఉన్నత పాఠశాల ఉ పాధ్యాయులు ప్రశాంత్ లక్ష్మణ్ హరికాంత్ మహిళా ఉ పాధ్యాయులు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.



# అంకితభావంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు, ఉద్యోగులు
- వసతి గృహ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను అందజేసిన జిల్లా కలెక్టర్





**సంగారెడ్డి, జనవరి 01( సమయం న్యూస్). :** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు,సిబ్బంది,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కలెక్టర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, ఆనందం, విజయాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో బాధ్యతాయుతంగా,అంకితభావంతో పనిచేయాలన్నారు.జిల్లా అభివ ృద్ధి కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో క ృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, లక్ష్యాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని కలెక్టర్ కోరారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగాపనిచేయాలన్నారు.అనంతరం సాంఘిక సంక్షేమ వసతి గ ృహ విద్యార్థులు జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా కలెక్టర్ విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు అందజేసి, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జీవితంలో మంచి స్థానంలో నిలవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, వసతి గ ృహ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టీజీఆర్ఎస్ఏ, టీజీటీఏ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**నారాయణపేట, జనవరి,01(సమయం న్యూస్) :** తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ)తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ అసోసియేషన్ (టీజీటీఏ)ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని గురువారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హల్ లో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందరరేగా టీజీఆర్ఎస్ఏ, టీజీటీఏ యూనియన్ నాయకులు అదనపు కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ . డి.ఓ.రామచందర్ ,టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు చింత రవి, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, తహసీల్దార్ బక్క శ్రీను,ఉపాధ్యక్షులు రామక్రిష, హజారే బి,రాణి దేవి,బాలరాజు, తహసీల్దార్ లు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన



**కామారెడ్డి జనవరి1( సమయం న్యూస్). :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా తేదీ 01-01-2026 నాడు జిల్లా వ్యాప్తంగా వివిధ స్కూల్స్ లో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం జరిగింది. రహదారి నియమాలు మరియు హెల్మెట్, సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత, ఉపయోగం గురించి వివరించడం, రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో మోటార్ వాహన తనిఖీ అధికారులు, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, మరియు హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు

# సర్కార్ తోట భూమి పై తక్షణ నిరయం తీసుకోవాలి

- 5 ఎకరాల మార్కింగ్ పూర్తైతే అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్.



**రాయపోల్,జనవరి 1:** రాయపోల్ మండల కేంద్రంలోని సర్కార్ తోట భూమి విషయంలో ప్రస్తుతం గ్రామ పంచాయతీ గవర్నర్ పేరా రిజిస్టర్ చేసి ఉన్న 5 ఎకరాల భూమి వినియోగంపై నూతనంగా ఎన్నికైన పాలకవర్గం స్పష్టమైన నిరయం తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎదురవుతున్న కీలక అంశాల్లో ఇదొకటిగా మారింది.రాయపోల్ మండలం ఏర్పడి దాదాపు 10 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రాయపోల్‌లో ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికీ అద్దె భవనాలు, పాడుబడ్డ ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగుతున్నాయి. శాశ్వత ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం జరగకపోవడం వల్ల అభివ ృద్ధి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు.ఈ నేపథ్యంలో చట్టబద్ధంగా గ్రామ పంచాయతీకి రాసిచ్చిన 5 ఎకరాల భూమికి మార్కింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగిస్తే మండల కేంద్రంలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి మార్గం సుగమమయ్యే అవకాశాలు ఉన్నాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.అయితే నిరయం ఆలస్యం కావడంతో అభివ ృద్ధి పనులు ప్రారంభం కాకుండా నిలిచిపోయాయి.5 ఎకరాల భూమిపై బౌండరీ మార్కింగ్ పూర్తయితే పరిపాలనా అవసరాలకు అనుగుణంగా కార్యాలయాల నిర్మాణం ప్రారంభమై,గ్రామానికి,మండల ప్రజలకు దీరికాలిక ప్రయోజనం చేకూరే అవకాశముంది. ప్రస్తుతం స్పష్టత ఉన్న భూమిని ముందుగా వినియోగంలోకి తీసుకురావడమే కీలకంగా మారిందన్న చర్చ సాగుతోంది.

# హైదరాబాద్ లో సెంట్రల్ చీఫ్ ఇనర్మేషన్ కమిషనర్



**హైదరాబాద్ జనవరి 1( సమయం న్యూస్).** సెంట్రల్ చీఫ్ ఇనార్మేషన్ కమిషనర్ రేలంగి సుధారాణి హైదరాబాద్ పర్యటిస్తున్నారు. ఇవాళ ఆమె తెలంగాణ ఇనార్మేషన్ కమిషన్ కార్యాలయానికి వచ్చారు. చీఫ్ ఇనార్మేషన్ కమిషనర్ జి.చంద్రశేఖర్ రెడ్డి స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా తెలంగాణ ఇనార్మేషన్ కమిషన్ పనితీరును ఆమె అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సమాచారం ప్రజలు పొందేందుకు సమాచార హక్కు చట్టం అత్యంత నమ్మకమైన విధానమని ఆమె అన్నారు. తెలంగాణ సమాచార కమిషన్ పనితీరును మెచ్చుకున్నారు.

# పెంటింగ్ వేసిన గ్రీటింగ్స్ కార్డ్స్ ను ఎంపీడీఓ కు అందించి

- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన హాస్టల్ విద్యార్థులు



**యాలాల మండలం, జనవరి,01(సమయం న్యూస్) :** ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గ ృహము వికారాబాద్ జిల్లా యాలాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గ ృహ విద్యార్థులు వేసిన పెంటింగ్ గ్రీటింగ్ కార్డ్స్ ను వసతి గ ృహ సంక్షేమ అధికారి హన్మంత్ రెడ్డి తో కలిసి యాలాల ఎంపీడీఓ శ్రీనిజ కు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం విద్యార్థులకు ఎంపీడీఓ అభినందించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



**పరిగి మున్సిపల్, జనవరి,01(సమయం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి (టిఆర్ఆర్) నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కలిసారు. ఈ సందరరేగా పుష్పగుఛరే అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివ ృద్ధి సాధించాలని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

● దౌల్తాబాద్ మాజీ జెడ్పీటిసి కోట్ల మైపాల్ ముదిరాజ్



**కొడంగల్, జనవరి,01(సమయం న్యూస్) :** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నివాసంలో నూతన సంవత్సరం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, కుమారుడు హితిస్ రెడ్డి లకు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన దౌల్తాబాద్ మాజీ జడ్పిటిసి కోట్ల మైపాల్, మరియు కొడంగల్ సోషల్ మీడియా ఇన్చార్జ్ నెహ్రూ నాయక్, మహేష్ గౌడ్ యూత్ అధ్యక్షులు, ఓయూ బిమ్సన్, బీసీ సెల్ అధ్యక్షులు కృష, మద్దూర్ సోషల్ మీడియా రమేష్, తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు భద్రత అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.




**అదిలాబాద్ జనవరి1( సమయం న్యూస్).:** గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు –2026 లకు సంబందించిన స్టిక్కర్లు, పంప్లెట్స్, బ్యానర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా. పాల్గొన్న అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రవీందర్ కుమార్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, అధికారులు, తదితరులు.

## రాష్ట్ర గవర్నర్‌కీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ దేశబోయిని నర్సింహులు



**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 1 :** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా లోక్ భవన్, హైదరాబాద్ లో జాతీయ యువజన అవార్డు గ్రహీత, యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దేశబోయిని నర్సింహులు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బిష్ణు దేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ గత ఇరువై సంవత్సరాలుగా సామాజిక కార్యకర్తగా, సమాజశాస్త్ర పరిశోదకునిగా,బాలల హక్కుల సంరక్షకులుగా నిరంతర సేవలు అందిస్తున్న డాక్టర్ దేశబోయిని నర్సింహులు కృషిని అభినందించారు

## డిసెంబర్ 31 రాత్రి 86 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు




● జిల్లా ఎస్పీ డా. వినీత్ IPS.

**నారాయణపేట, జనవరి,01(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లాలో నూతన సంవత్సరం సందర్భంగా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.డిసెంబర్ 31 రాత్రి నుంచి జనవరి 01 ఉదయం 6 గంటల వరకు జిల్లా పరిధిలోని 12 పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాల తనిఖీలలో మొత్తం 86 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రాణాలకు ప్రమాదమని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించిన తరువాత వాహనం నడపకూడదని ఆయన సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.

## జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం.

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జనవరి 1, ( సమయం న్యూస్).:** జిల్లా అభివ ృద్ధికి క ృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నూతన సంవత్సరం 2026 సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివ ృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివ ృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి మాదంశెట్టి క ృష్ణమూర్తి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివ ృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, వివిధ విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివ ృద్ధి పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ జిల్లా అభివ ృద్ధికి సమిష్టిగా క ృషి చేద్దామని తెలిపారు. అధికారులకు, సిబ్బందికి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నార

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.ఐపీఎస్




**నారాయణపేట, జనవరి,01(సమయం న్యూస్) :** నూతన సంవత్సరం–2026 సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి నరాతన సంవత్సరం వేడుకలను కేకు కోసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...నారాయణపేట పోలీసుశాఖ లో ఎన్నో అనుభవాలతో అనుభూతులతో తీపి, చేదు గుర్తులతో 2025వ సంవత్సరం గడిచిపోయింది. ఈ సంవత్సరం అనేది కేవలం తేదీ లో మార్పు మాత్రమే కాదు. అది ఎన్నో అనుభవాలను అనుభూతులతో కూడిన జ్ఞాపకం. జిల్లా పోలీసు నూతన సంవత్సర వేల కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటిని సాధించడానికి అహర్నిశలు కృషి చేయాలని తద్వారా తెలంగాణ పోలీస్ కు, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. గత సంవత్సరం జరిగిన అనుభవాలను నెమరు వేసుకుంటూ అందులో పాఠాలు నేర్చుకుని, పనితీరు మెరుగుపరుచుకుని అద్భుతమైన ఫలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. గత సంవత్సరం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినందుకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. జిల్లా పోలీసు వైవిధ్య ఫలితమైన విధానాలను అనుసరిస్తూ నేరాలను నియంత్రించడంలో సునిశితమైన దృష్టి పనితీరుతో ప్రజల మన్ననలను అందుకోవాలని ఆశిస్తున్నాను. గత సంవత్సరం చాలా వరకు నేరాలు తగ్గాయని నేరస్తులకు శిక్ష పడడం జిల్లా నుండి మంచి రిజాల్ట్స్ వచ్చినాయని అందుకు బాగా పనిచేసిన పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు. రోజురోజుకు పోలీసు శాఖలో కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తున్నాయి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకోవడంలో ముందుండే పోలీస్ శాఖ ఈ సంవత్సరం కూడా మరిన్ని శక్తి సామర్థ్యాలను మెరుగుపరుచుకుని ప్రజలకు మరింత సేవ చేయాలని ఆశిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డిఎస్పీ ఎన్ లింగయ్య,సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, సైదులు,=× లు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐ లు, ఇూా సూపర్డంట్ శంకర్ లాల్, స్టాఫ్, ాదీ స్టాఫ్, ఙజ=దీ స్టాఫ్, ఆర్మూడ్ రిజర్వు పోలీసులు, ఐటీ కోర్ టీమ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన : జిల్లా ఎస్పీ డా. వినీత్



**నారాయణపేట,జనవరి,01(సమయం న్యూస్) :** జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు – 2026 సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు ఎస్పీ (ఙా=) వీణ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్యలు డిస్ట్రిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ (ఝ) మేగా గాంధీ తో కలిసి జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు (01.01.2026 నుండి 31.01.2026 వరకు) నిర్వహణలో భాగంగా రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం,హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడు, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖతో పాటు రవాణా శాఖ అధికారులు కలిసి నెల రోజుల పాటు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాలువాహనదారులకు సలహాలు, సూచనలు విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాల్లో ప్రచార కార్యక్రమాలు హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహన వంటివి విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.అంతకు ముందు ఙూా మెగా గాంధీ నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ని పూల మొక్క అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే ( 2 వ తేదీన). చిక్కడపల్లి - లింక్ బ్రిడ్జి కి ప్రారంభోత్సవం

● జస్ట్ పది నిమిషాలలోనే....

● చిక్కడపల్లి నుంచి లిబర్టీ చేరుకోవచ్చు.

● కొత్త సంవత్సరంలో తొలి ప్రారంభం కాబోతున్న తొలి బ్రిడ్జి ఇదే.

● ఈ నెల 2 వ తేదీన ( నేడు) లింక్ బ్రిడ్జిను

● ప్రారంభించనున్న చెబుతున్న జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

● బర్టీకి వెళ్లే పరిసర ప్రాంతవాసులకు ఈ మార్గం ఉపయోగకరం



**హైదరాబాద్ జనవరి 1( సమయం న్యూస్).:** అశోక్ నగర్ నుంచి దోమలగూడ హుస్సేన్ సాగర్ నాలా లింక్ బ్రిడ్జి పనులు ఇప్పటికే పూర్తి కాగాఈ లింక్ బ్రిడ్జి ను ఈ నెల 2 వ తేదీన జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి ప్రారంభించనున్నారు. చిక్క డపల్లి నుంచి అశోక్ నగర్, దోమలగూడను కలిపే లింక్ బ్రిడ్జి మీదుగా దోమలగూడ నుంచి లిబర్టీ జీహెచ్ ఎంసీ ఆఫీస్ వరకు ఈ బ్రిడ్జి కొనసాగనుంది. 2 కిలో మీటర్ల వరకు విస్తరించిన ఉన్న ఈ బ్రిడ్జిపై వెళ్తే కేవలం 10 నిమిషాల్లో లిబర్టీకి చేరుకోవచ్చు.

ఈ మార్గంలో ఎలాంటి సిగ్నల్స్ ఉండవు . రూ.6కోట్ల వ్యయంతో 2023లో పనులు ప్రారంభమయ్యాయి.

**48మీటర్ల విస్తీర్ణంతో ప్రధాన బ్రిడ్జి నిర్మాణం.**

ప్రధాన బ్రిడ్జి 48 మీటర్ల విస్తీర్ణంతో నిర్మించారు. దోమలగూడ వైపు నుంచి లిబర్టీకి వెళ్లే ర్యాంపును 38 మీటర్లతో నిర్మించారు. అశోక్ నగర్ వైపు నుంచి వెళ్లే వారికి 22 మీటర్లతో ంర్యాంపును నిర్మించారు. చిక్కడపల్లి సుధాహోటల్ నుంచి త్యాగరాయ గానసభ, నగర కేంద్ర గ్రంథాలయం, అశోక్ నగర్ నుంచి లిబర్టీకి చేరుకోవచ్చు. దోమలగూడ సూరజ్ గర్ కాలనీ నుంచి గగన్ మహల్, లిబర్టీ జీహెచ్ఎం సీ కార్యాలయం వరకు నేరుగా వెళ్లొచ్చని జీహెచ్ ఎంసీ ప్రాజెక్ట్ ఏఈ ప్రశాంత్ తెలిపారు.


## పునరాభివృద్ధి పనుల దృష్ట్యా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్ నంబర్ 1 వైపునున్న పార్కింగ్ సౌకర్యాన్ని తాత్కాలికంగా నిలిపివేత

● ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు అందుబాటులో ఉన్న

● పార్కింగ్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని వినతి

● ప్లాట్‌ఫారమ్ నంబర్ 1 వైపు పికప్ మరియు డ్రాప్ చేయడానికి తక్కువ సమయంలో మాత్రమే అనుమతించబడుతుంది.

**సికింద్రాబాద్ జనవరి1( సమయం న్యూస్).:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడం, స్టేషన్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు మొత్తం కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా సమగ్ర చొరవలో భాగంగా పునరాభివృద్ధి పనులు ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. స్టేషన్ ప్రాంగణంలో భద్రత పాటిస్తూనే, రైలు ప్రయాణికులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించేలా ఈ పనులు దశలవారీగా మరియు పద్ధతి ప్రకారం చేపట్టబడుతున్నాయి.కొనసాగుతున్న పునరాభివృద్ధి కార్యకలాపాలు సజావుగా జరుగడానికి , ప్లాట్‌ఫారమ్ నంబర్ 1 వద్ద పార్కింగ్ సౌకర్యాన్ని తక్షణమే తాత్కాలికంగా నిలిపివేయడమైనది మరియు తక్కువ సమయంలో మాత్రమే పికప్ మరియు డ్రాప్ (వాహన రాకపోకలను) అనుమతించబడుతుంది. అయితే, రైళ్లు ఎక్కడానికి మరియు దిగడానికి, అలాగే పికప్, డ్రాప్ మరియు పార్కింగ్ ప్రయోజనాల కోసం ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు తగినంత పార్కింగ్ సౌకర్యం కల్పించబడింది. ప్రయాణీకులకు సమర్థవంతంగా మార్గనిర్దేశం చేయడంలో భాగంగా ప్రయాణీకుల సౌకర్యం కొరకు స్టేషన్‌లోని ముఖ్యమైన ప్రదేశాలలో స్పష్టమైన దిశానిర్దేశక సంకేతాలు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా సందేశాలు మరియు ప్రదర్శన బోర్డులు ఏర్పాటుచేయబడినాయి. ఈ చర్యలు ప్రయాణీకుల భద్రత మరియు భవిష్యత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి అనే విస్తృత ప్రయోజనాల దృష్ట్యా అమలు చేయబడుతున్నాయి. అసౌకర్యాన్ని తగ్గించడానికి సాధ్యమైన అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని హామీ ఇవ్వబడుతుంది మరియు ఈ కాలంలో ప్రయాణికులందరి రైలు వినియోగదారుల సహకారం ఎంతో ప్రశంసనీయం.



జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి నివాసం వద్ద న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి చిన్నా దంపతులకు మున్సిపల్ కమిషనర్ కేవీ రమణ న్యూ ఇయర్ విషెస్ చెప్పారు కేక్ కట్ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి చిన్నా దంపతులు

# జీహెచ్ఎంసీ కమిషనర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ







**హైదరాబాద్ 01, జనవరి( సమయం న్యూస్). :** ఆంగ్ల నూతన సంవత్సర ను పురస్కరించుకుని కమిషనర్ శ్రీ ఆర్ వి కర్ణన్ కు జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ లు , జోనల్ కమిషనర్ లు ,విభాగాల అధిపతులు, డిప్యూటి, ఉద్యోగులు , సిబ్బంది కమిషనర్ కు జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అదనపు కమిషనర్ లు అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్,వినయ్ కృష్ణా రెడ్డి, రఘు ప్రసాద్, సుభద్ర దేవి,వేణుగోపాల్ రెడ్డి, పంకజ, గీతా రాధిక, సత్యనారాయణ , జోనల్ కమిషనర్ లు సంచిత్ గంగ్వార్, రాధిక గుప్తా, హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, ముకుంద రెడ్డి, ప్రియాంక అలా, బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, అపూర్వ్ చౌహాన్, చంద్రకళ, ఎన్.రవికిరణ్, శ్రీనివాస్ రెడ్డి, విజిలెన్స్ ఏఎస్పీ నరసింహా రెడ్డి,సీసీపి శ్రీనివాస్,చీఫ్ ఇంజనీర్ లు భాస్కర్ రెడ్డి, సహదేవ్ రత్నాకర్, జ్యోతి , నిత్యానందు, ఎస్ఈ గోపాల్చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్ వెంకటేశ్వర రెడ్డి, ఫైనాన్షియల్ అడ్వైజర్ శరత్ చంద్ర, చీఫ్ మెడికల్ ఆఫీసర్ పద్మజ, అసిస్టెంట్ ఫుడ్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ మూర్తి రాజు, కంట్రోల్ రూం శింప అనురాధ, ప్రజా సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, ఉద్యానవన అధికారి సునంద, కమిషనర్ పేషీ పిఎస్ రమణ, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో అధికారులు
- ఉద్యోగుల సమక్షంలో నూతన సంవత్సర సంబరాలు



**హనుమకొండ జనవరి 1( సమయం న్యూస్). :** నూతన సంవత్సరంలో హనుమకొండ జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలం లో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, టీజీవో, టీఎన్జీవోస్, రెవెన్యూ, ఇతర సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పేద విద్యార్థులకు తోడ్పాటు అందించే విధంగా జిల్లా కలెక్టర్ ను అధికారులు, ఉద్యోగులు కలిసి నోట్ బుక్స్, బ్లాంకెట్స్, పెన్నులను అందజేశారు. వివిధ ఉద్యోగ సంఘాలకు సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. నూతన సంవత్సర వేడుకలలో భాగంగా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగుల సమక్షంలో కేకులను కట్ చేసి కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కలెక్టరేట్లో హనుమకొండకు చెందిన మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కేకును కట్ చేసే వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల నేతలు అధిక సంఖ్యలో హాజరు కాగా కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు నిరంతర కృషి చేయాలన్నారు.

ఈ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, డిఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా అధికారులు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, సోమయ్య, వేణుగోపాల్, శ్రీనివాస్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్



**మహబూబాబాద్, జనవరి.1( సమయం న్యూస్).** గురువారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1, 2026 నుండి జనవరి 31, 2026 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు – 2026 నిర్వహించనున్నట్లు దీని యొక్క నేపథ్యం సీక్ సే సురక్ష టెక్నాలజీ సే పరివర్తన అని అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. రోడ్డు భద్రత వారోత్స కరపత్రాలను పంచడం బ్యానర్లను ఏర్పాటు చేయడం వాటిని జిల్లా కలెక్టర్ ఎస్పీ గార్ల చేతుల మీదుగా విడుదల చేయడం రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయించడం జరుగుతుందని, పాఠశాల కూడళ్ళలో బ్యానర్లను పోస్టర్లను అంటించడం సీట్ బెల్ట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం దీనికి సంబంధించి పాఠశాల, కాలేజీల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించడం కరపత్రాలను పంపిణీ చేయడం ఉల్లంఘించిన వారిపై చర్యలపై అవగాహన కల్పించడం 01.01.2026 నుండి 03.01.2026 వరకు జరుగుతుందని అన్నారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, స్కూల్ బస్సుల భద్రతను పరీక్షించడం, విద్యార్థులచే వ్యాసరచన క్విజ్ పోటీలు వేగ నియంత్రణ మీద తనిఖీలు బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, పాదాచారుల భద్రత గురించి అవగాహన కల్పించడం పోలీసు రవాణా మరియు ఆర్ అండ్ బి అధికారులచే 04.01.2026 నుండి 10.01.2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

అధికలోడు మరియు అధిక ప్రయాణికులతో వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేయడం చీూ/చీజజ వాలంటీర్ల ను ర్యాలీలో పాల్గొని టాక్సీ, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత ప్రయాణికుల భద్రత గురించి అవగాహన కల్పించడం ముగ్గుల పోటీలు నిర్వహించడం జిల్లాలో ఉన్న గ్రామాల్లో ఉత్తమ రోడ్డు భద్రతను పాటిస్తున్న ఒక గ్రామాన్ని ఎన్నుకోవడం సినిమా హాల్లో ప్రదర్శనలు చేయడం వాహనాల ఫిట్నెస్ మరియు పొల్యూషన్ పత్రాలను తనిఖీలు చేయడం 11.1.2026 నుండి 17. 1. 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులచే పెయింటింగ్ పోటీలను నిర్వహించడం ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు భద్రతలను అవగాహన కల్పించడం ప్రతి ఆర్టీవో ఆఫీస్ లో 15 నిమిషాలు ఆడియో మెసేజ్ ద్వారా రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించడం పాఠశాలల్లో వర్క్ షాప్స్ నాటకాల ద్వారా అవగాహన సైకిల్ ర్యాలీలు, ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా పర్యావరణ భద్రతతో రోడ్డు భద్రత నిర్వహించడం జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ద్వారా బ్లాక్ స్పాట్లను సరి చేయడం బస్టాండు ఆటో స్టాండ్లలో కరపత్రాలను పంపిణీ చేయడం పిల్లలచే రోడ్డు భద్రత గురించి ఆటపాటల తో అవగాహన కల్పించడం 18.1.26 నుండి 24.1.26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజా రవాణా భద్రత గురించి వాటికి సంబంధించిన ఆప్స్ గురించి ప్రమాదాలకు ప్రతి స్పందించడం రేడియం స్టిక్కర్స్ గురించి అవి లేని భారీ వాహనాల మీద తనిఖీలు ప్రథమ చికిత్స అత్యవసర ప్రమాదాలకు ప్రతిస్పందించడం వైద్యశాఖ, రెడ్ క్రాస్ వారిని భాగస్వాములను చేయడం మీడియా ద్వారా అవగాహన కల్పించడం నివేదికలను మీడియా ద్వారా తెలియపరచడం 25.1. 26 నుండి 30.1. 26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

31.1.26 ఉత్తమ అధికారులను, వాలంటీర్లను, పాఠశాలలకు, డ్రైవర్లకు అవార్డులు పంపిణీ నెలవారి నివేదికలను జరిగిన కార్యక్రమాలను తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో జైపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సాయిచరణ్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లాను అన్ని రంగాలలో ముందు ఉంచాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అన్నారు.



**నారాయణపేట, జనవరి,01(సమయం న్యూస్) :** గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను ను జిల్లా అధికారులు,ఆర్డీవో రామచందర్ ,ఏవో శ్రీధర్ తాసిల్దార్లు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, పూల మొక్కలను అందచేశారు. ఈ సందరరేగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, అధికారులకు,సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ అభివ ృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం కొనసాగాలని, జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని అధికారులకు సూచించారు. నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు, శాంతి, సమ ృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ జిల్లా అబివ ృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందరరేగా అదనపు కలెక్టర్ కోరారు. అనంతరం నూతన సంవత్సరం సందరరేగా కేక్ కట్ చేశారు. ఈ సందరరేగా అధికారులు నోట్ బుక్కులు పెన్నులు ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తహసీల్దార్ లు వివిధ విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానవతా సదన్ లో న్యూ ఇయర్ వేడుకలు

- చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణి చేసిన అదనపు కలెక్టర్



**నిజామాబాద్, జనవరి 01 ( సమయం న్యూస్).** డిచ్పల్లిలో గల మానవతా సదన్ లో చిన్నారులతో కలిసి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ గురువారం న్యూ ఇయర్ సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. మానవతా సదన్ బాలబాలికలకు తన చేతుల మీదుగా నోట్ బుక్ లు అందించారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అనాథ బాలలను అన్నివిధాలుగా ఆదుకునేందుకు వీలుగా నెలకొల్పబడిన మానవతా సదన్, రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుంటోందని అన్నారు. సదన్ లోని బాలలను సిబ్బంది తమ సొంత బిడ్డలుగా చూసుకుంటూ వారి అభ్యున్నతికి పాటుపడుతుండడం వల్ల అనేక మంది ఉన్నత చదువులు చదువుతున్నారని అన్నారు. వారికి జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా తోడ్పాటుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేర్ టేకర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి శిఖరాలు అందుకోవలి

మత్స్య పశుసంవర్ధక యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



**నారాయణపేట,జనవరి,01(సమయం న్యూస్) :** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని మత్స్య పశుసంవర్ధక యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. నూతన సంవత్సర దినోత్సవం సందరరేగా వసతి గ ృహ విద్యార్థినులు నూతన సంవత్సరం సంక్రాంతి పర్వదినం సందరరేగా వారు వేసిన చిత్రలేఖనం ను మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు అబ్దుల్ ఖలీల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు......

# నూతన సంవత్సరంలో జిల్లా మరింత పురోగతి సాధించాలి

- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



**నిజామాబాద్, జనవరి 01( సమయం న్యూస్).** నూతన సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరంను పురస్కరించుకుని గురువారం ఆయా శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు అదనపు కలెక్టర్ ను ఆయన ఛాంబర్లో న్యూ ఇయర్ విషెస్ తెలియజేశారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకటించారు. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జెడ్పి సీఈఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీడబ్ల్యూఓ రసూల్ బీ, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు నాగోరావు, నర్సయ్య, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగవ్వ, కలెక్టరేట్లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పి.శ్రీనివాస్ రావు, భాస్కర్, బాలరాజు తదితరులు అదనపు కలెక్టర్ ను కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూర్, జనవరి,01(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ముఖ్యంగా తాండూర్ ప్రాంత ప్రజలకు కొత్త సంవత్సరం 2026శుభాకాంక్షలు తెలిపిన శాసనమం డలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి.గత ఏడాది విజ యాలు , లోటుపాట్లను సరిదిద్దుకొని ఈ 2026 సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులను నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషా లతో ఉండాలని ఆకాంక్షించిన మహేందర్ రెడ్డి. రైతులు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు ఈ కొత్త సంవత్సరంలో ( పగతి పథంలో ముందుకు సాగాలని ఆయన అన్నారు.

## కేటీఆర్ గారికి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపీన ఎంఆర్ఆర్.



**మల్కాజ్‌గిరి జనవరి 01 సమయం న్యూస్ :** నేడు మల్కాజిగిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖరరెడ్డి గారు వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారిని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలసి నూతన్ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

## పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించి జిల్లాకు , పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాల

● జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను అన్నారు,.



**నారాయణపేట, జనవరి,01(సమయం న్యూస్) :** గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శించి విద్యార్థినుల విద్యపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సిబ్బంది అదనపు కలెక్టర్కు ఘనంగా స్వాగతం పలికి పాఠశాల వివరాలు తెలియజేశారు. పాఠశాలలో పదవ తరగతిలో 75 మంది విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ యాదమ్మ తెలిపారు. అలాగే కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో 43 మంది పదవ తరగతి చదువుతునా న్నరని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. పదవ తరగతిలో జిల్లా ఉత్తమ ర్యాంక్ సాధించేలా ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు కష్టపడాలని తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కేజీబీవీ లలో 250 ప్యాడ్స్ 250 బుక్స్, పెన్ ,పెన్సిల్లు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీధర్, తాసిల్దారులు, టీచర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లకు శుభాకాంక్షలు తెలిపిన బల్దియా కమిషనర్.



**హన్మకొండ జనవరి1( సమయం న్యూస్). :** గురువారం నూతన ఆంగ్ల సంవత్సరం 2026 ను పురస్కరించుకొని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లను ఆయా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్.రవి.

● కలెక్టర్ ను మర్యాదపూర్వకం గా కలిసిన అదనపు కలెక్టర్.



**హన్మకొండ 01 జనవరి 2026:** హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గా నియామకం అయిన నెమరుగొమ్ముల రవి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ ను కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేసి నూతన ఆంగ్ల సం. సందర్భం గా శుభాకాంక్షలు తెలియజేశారు. హన్మకొండ అదనపు కలెక్టర్ గా నియామకం అయిన రవి ఇంతకుముందు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆర్డీవోగా విధులు నిర్వహించాం,

# నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

-బస్సు లేదా, వాహనాలు నడిపినా రోడ్డు భద్రత, నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు చోటుచేసుకోవు-ఎస్సై సాజిద్

-ప్రమాద రహిత ప్రయాణం కోసం ఆర్టీసీ సూచన,సలహాలు చేస్తూ డ్రైవర్లను అప్రమత్తం చేస్తున్నాం-

-డిపో మేనేజర్ సురేష్ కుమార్



**తాండూరు మున్సిపల్, జనవరి,01(సమయం న్యూస్) :** బస్సు లేదా ఇతర ఏ వాహనాలు నడిపినా రోడ్డు భద్రత, నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు చోటుచేసుకోవని తాండూర ం ఎస్సై సాజిద్ తెలిపారు.రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా తాండూర్ ఆర్టీసీ డిపోలో కార్యక్రమం నిర్వహించారు. బస్సు నడిపేటప్పుడు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, బస్సులోని ప్రయాణికుల ప్రాణాలు నా చేతిలో ఉన్నాయని గ్రహించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం,తోటి ప్రయాణికులతో మాట్లాడడం , రాంగ్ రూట్లో వెళ్లడం, మలుపుల్లో ఓవర్ టెక్ చేయకూడదని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం అంటే ప్రయాణికులు నిశ్చింతగా ఉంటారని ఇదే నమ్మకాన్ని మరింత పెంచాలని సూచించారు.డిపో మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రమాద రహిత ప్రయాణం కోసం ఆర్టీసీ సూచన, సలహాలు చేస్తూ డ్రైవర్లను నిత్యం అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. మహాలక్ష్మి పథకం నుంచి బస్సులో రద్దీ ఎరిగినా డ్రైవర్లు సమన్వయంతో పని చేస్తున్నారన్నారు.రోడ్డు భద్రత మాస ఉత్సవం సందర్భంగా ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహిస్తామని, ఇందుకోసం అందరూ సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరింటెండెంట్ వెంకటేష్, జ.జీ. రెడ్డి, గ్యారేజ్ ఇన్చార్జి కీర్తి కుమార్, డ్రైవర్లు, కండక్టర్ లు పాల్గొన్నారు.


# రైతులకు అందుబాటులో యూరియా

**మహబూబాబాద్ జనవరి 1( సమయం న్యూస్) :** గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు ముందస్తు సమాచారంతో ఇప్పటికే సూచించిన బడిన కేంద్రాలలో అధికారులు రైతులకు యూరియా పంపిణీ చేయబడడం జరిగింది, కేసముద్రం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ,ఆగ్రోస్ ద్వారా క్యాంపు తండా, దానసరి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వెంకన్న తహసిల్దార్ వివేక్, సంబంధిత అధికారులు యూరియా పంపిణీ చేయడం జరిగింది,పెద్దవంగర, గార్ల, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ, లు మరిపెడ మండల కేంద్రంలో యూరియా పంపిణీ చేయడం జరిగింది మరిపెడ ఏడిఏ విజయ్ చందర్, సంబంధిత అధికారులు రైతులకు పంపిణీ చేస్తున్న యూరియా ను పరిశీలించారు,యూరియా పంపిణీ కోసం వచ్చే రైతుల కోసం తగిన ఏర్పాట్లు ఇప్పటికే ఏర్పాటు చేశారు, కలెక్టరేట్ నుండి అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఎక్కడ రైతులకు ఇబ్బంది లేకుండా ముందస్తు సమాచారాలతో లోకల్ వాట్సాప్



గ్రూపులు కార్డుల సిస్టం ద్వారా పకడ్బందీగా యూరియా పంపిణీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు,జిల్లాలో ప్రస్తుత యూరియా అందుబాటులో ఉందని ఇంకా అవసరం ఉన్న యూరియాను ముందస్తునే చర్యలు తీసుకొని యూరియా ను సరఫరా చేయుటకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రకారం ముందుకు సాగుతున్నారు.

## మీడియా మిత్రులకు జిల్లా ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



**వికారాబాద్, జనవరి,01(సమయం న్యూస్) :** ”జిల్లాలోని ప్రింట్ మరి యు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. పోలీస్ శాఖ తీసుకుంటున్న నిర్ణయాలను, చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైనది. గత ఏడాది జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో పోలీసులకు మీడియా అందించిన సహకారం అభినందనీయం. ఈ 2026 సంవత్సరంలో కూడా అదే స్ఫూర్తితో, సమాజ హితం కోరుతూ బాధ్యతాయుతమైన జర్నలిజంతో జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని ఆశిస్తున్నాను. మీ కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.స్నేహ మెహ్రా, ఖూూ, జిల్లా ఎస్పీ.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్ఐ RIవిజయభాస్కర్



**నారాయణపేట, జనవరి,01(సమయం న్యూస్) :** జోగులాంబ గద్వాల జిల్లాలో ఆర్ఐ ఎస్సై గా పని చేసి ఆర్ఐ గా పదోన్నతి పొంది గురువారం నారాయణపేట జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ కు నూతన(ఆర్ఐ) రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా విజయభాస్కర్ రావడం జరిగింది అతను జిల్లా ఎసీ ఎ డాక్టర్ వినీత్ ఐపీఎస్ నీ పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన నూతన ఆర్ఐ విజయభాస్కర్ కు మూడు స్టార్లు తొడిగి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో పదోన్నతి కేవలం గౌరవం మాత్రమే కాదు, మరింత బాధ్యతను పెంచుతుందని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి అని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్,ఆర్ఐ నరసింహ పాల్గొన్నారు.

## రహదారి భద్రతకు ప్రజల భాగస్వామ్యం అవసరం

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

-రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.







**సంగారెడ్డి, జనవరి 01( సమయం న్యూస్) :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవం గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవానికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు, పాంప్లెట్స్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రహదారి ప్రమాదాలను తగ్గించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో పలు కార్యక్రమాలునిర్వహిస్తున్నట్లు తెలిపారు.రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.రహదారి భద్రతకు సంబంధించిన సందేశాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు.అనంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు, ఉద్యోగులతో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి అరుణ, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, సంక్షేమ శాఖల అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, జిల్లా రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. రవాణా శాఖ జిల్లా కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వెంకటరమణ, డి టి ఓ అరుణ, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది తో కలిసి రహదారి భద్రతా ప్రతిజ్ఞను చేసారు.

# 2027 వరల్డ్‌కప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ కష్టమే!

## మనుగడ, ఔచిత్యం కోసం పోరాడాల్సి రావొచ్చు

## టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్



ప్రపంచకప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ, ఔచిత్యం కోసం పోరాడాల్సి వస్తుందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా టీమ్ఇండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు వన్డే ఫార్మాట్?కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఈ పరిస్థితి తలెత్తుతుందని అన్నాడు. ఓ హిందీ యూట్యూబ్ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేశాడు."విరాట్, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడడం చాలా చర్చకు దారితీసింది. అయితే టీ20 లీగ్‌ల విస్తరణ, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వాటికంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. 50 ఓవర్ల ఫార్మాట్‌కు ఉన్న విలువ క్రమంగా తగ్గిపోతోంది. 2027 ప్రపంచకప్ తర్వాత వన్డేల భవిష్యత్తుపై నాకు నమ్మకం లేదు. వన్డే ఫార్మాట్ గురించి నేను కాస్త ఆందోళన చెందుతున్నాను. వాస్తవానికి నేను విజయ్ హజారే ట్రోఫీని ఫాలో అవుతున్నాను. కానీ నేను సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని ఫాలో అయినంతగా విజయ్ హజారే ట్రోఫీని అనుసరించడం కాస్త కష్టంగా ఉంది. అలాగే ప్రేక్షకులు ఏ ఫార్మాట్?లో క్రికెట్ ను చూడాలనుకుంటున్నారో మనం తెలుసుకోవాలి. టెస్ట్ క్రికెట్‌కు ఇంకా స్పేస్ ఉందని నేను భావిస్తున్నాను. కానీ వన్డే క్రికెట్‌కు మాత్రం స్థానం లేదని నేను గట్టిగా నమ్ముతున్నాను." అని అశ్విన్ తెలిపాడు.కోహ్లీ, రోహిత్ (ఇద్దరూ కలిపి 86 వన్డే సెంచరీలు) రిటైర్ అయిన తర్వాత వన్డే ఫార్మాట్ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశాడు అశ్విన్. కోహ్లీ, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నారని, దాంతో క్రీడాభిమానులు విజయ్ హజారే ట్రోఫీని చూడటం ప్రారంభించారని అన్నాడు. ఏదైనా క్రీడ ఎల్లప్పుడూ వ్యక్తుల కంటే గొప్పదని మనకు తెలుసని, కానీ కొన్నిసార్లు ఈ ఆటగాళ్లు (రోహిత్-కోహ్లీ) ఆటను ఆసక్తిగా మార్చడానికి తిరిగి రావాల్సి ఉంటుందని వ్యాఖ్యానించాడు. "విజయ్ హజారే ట్రోఫీ వాస్తవానికి ఒక దేశీయ పోటీ. దీనిని ఎక్కువ మంది ఫాలో అవ్వరు (చూడరు). కానీ విరాట్, రోహిత్ ఆడుతున్నందున ఈ ట్రోఫీని చూస్తున్నారు. వారు వన్డే ఫార్మాట్?కు గుడ్ బై చెప్పేస్తే పరిస్థితి ఏంటి?. 50 ఓవర్ల క్రికెట్ ఒక అద్భుతమైన ఫార్మాట్. ఇన్నింగ్స్‌ను ఎలా చక్కదిద్దాలో తెలిసిన మహేంద్ర సింగ్ ధోనీ వంటి ఆటగాడిని ఈ ఫార్మాట్ స ృష్టించింది. వన్డే ఫార్మాటే ఎంఎస్ ధోని లాంటి ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. ధోనీ చివరిలో చెలరేగిపోవడానికి ముందు 10-15 ఓవర్ల పాటు సింగిల్స్ తీసేవాడు. ఇప్పుడు ధోని లాంటి ఆటగాళ్లు లేరు. అలా ఆడాల్సిన అవసరం కూడా లేదు. ఎందుకంటే మీరు రెండు కొత్త బంతులతో ఆడుతున్నారు. సర్కిల్ లోపల ఐదుగురు ఫీల్డర్లతో ఆడుతున్నారు." అని అశ్విన్ గుర్తు చేసుకున్నాడు. అలాగే ఐసీసీ తన క్యాలెండర్?ను పునర్ పరిశీలించాలని అశ్విన్ కోరాడు. వన్డే ఫార్మాట్ నిరుపయోగంగా మారిందన్నాడు. ప్రతి ఏటా ఆదాయం కోసం ఒక ఐసీసీ టోర్నమెంట్ జరుగుతోందని అన్నాడు. కానీ ఫిఫా ఎలా చేస్తుందో చూడండని పేర్కొన్నాడు. "ఫుట్?బాల్ లీగ్‌లు (ఈపీఎల్, లా లిగా, సీరీ ఏ, బుండెస్లిగా) జరుగుతున్నాయి. వారు ప్రతి నాలుగేళ్లకు ఒకసారి ప్రపంచకప్‌ను నిర్వహిస్తారు. ప్రపంచకప్ ఒక ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కాబట్టి దానికి విలువ ఉంది. అయితే క్రికెట్?లో మరీ ఎక్కువ ద్వైపాక్షిక సిరీస్‌లు, ఎక్కువ ప్రపంచ కప్‌లు నిర్వహించడం కొంచెం అతిగా అనిపిస్తుంది. రాబోయే టీ20 ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా వర్సెస్ యూఎస్ఏ, టీమ్ ఇండియా వర్సెస్ నమీబియా వంటి మ్యాచ్‌లు ఒక రకంగా క్రికెట్?కు ప్రేక్షకులను దూరం చేస్తాయి. నిజంగా వన్డే క్రికెట్‌కు ప్రాముఖ్యం తీసుకురావాలనుకుంటే టీ20 ఎక్కువగా ఆడి ప్రతి నాలుగేళ్లకు ఒకసారి వన్డే ప్రపంచకప్ పెట్టండి." అని అశ్విన్ తన అభిప్రాయాన్ని తెలిపాడు.

## విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తాచాటాలని చూస్తోన్న గిల్



టీమిండియా టెస్టు, వన్డే సారథి శుబ్‌మన్ గిల్ ఫాంలోకి వచ్చే టైం వచ్చేసిందా. సౌతాఫ్రికాతో ఇటీవల జరిగిన సిరీస్ లలో గిల్‌కు ఆశించిన స్థాయిలో ఆడలేదు. తమ మార్క్ బ్యాటింగ్ ఎక్కడా కూడా కనబడలేదు. అనంతరం గాయాల భారిన పడి రెండో టెస్టుతో పాటు వన్డే సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఆ తర్వాత కోలుకుని టీ20 సిరీస్‌కు వచ్చినా అతని బ్యాట్ నుంచి ఆశించిన స్కోర్ రాలేదు. దీంతో అతడ్ని పక్కనబెట్టారు. అయితే ఇప్పుడు మళ్లీ గిల్ ఫాంలోకి వచ్చే అవకాశం వచ్చింది. విజయ్ హజారే ట్రోఫీ తనకు వరంలా మారబోతుంది. విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తా చాటి తిరిగి ఫామ్‌లోకి రావాలని గిల్ భావిస్తున్నాడు. ఫాం కోల్పోయి అవకాశం కోసం ఎదురుచూస్తున్న స్టార్ ప్లేయర్లంతా విజయ్ హజారే ట్రోఫీలో రాణించి తిరిగి మైదానంలో అడుగుపెట్టాలని తహతహలాడుతున్నారు. ఇందులో భాగంగా రిషభ్ పంత్ ఢిల్లీ టీంకు సారథిగా ఉన్నాడు. ఇక నితీశ్ కుమార్ రెడ్డి ఆంధ్ర జట్టు కెప్టెన్‌గా ఉండగా.. రుతురాజ్ గైక్వాడ్ మహారాష్ట్ర, సరాఫరాజ్ ఖాన్ ముంబై, దేవదత్ పడిక్కల్ కరా?టక తరపున ఇప్పటికే తమ మార్క్ ప్రదర్శన ఇచ్చేస్తున్నారు. ఇక భారత బ్యాటింగ్ దిగ్గజాలు విరాట్ కోహ్లి ఢిల్లీ టీంకు, రోహిత్ శర్మ ముంబై తరఫున ఈ టోర్నీలో రెండేసి మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నారు. అభిషేక్ శర్మ సైతం పంజాబ్ తరఫున బరిలోకి దిగాడు. మరోవైపు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నాడు. జనవరి 6,8వ తేదీల్లో గుజరాత్, సర్వీసెస్ జట్లతో జరిగే మ్యాచ్‌లలో సౌరాష్ట్రకు జడ్డూ ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇక కరా?టక తరఫున వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 3, 6 తేదీల్లో త్రిపుర, రాజస్తాన్ జట్లతో ఆడబోతున్నాడు.న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్ లో కోహ్లి, రోహిత్, గిల్,జడేజా, కేఎల్ రాహుల్ బరిలో దిగనున్నారు. స్వదేశంలో కివీస్‌తో టీమిండియా మూడు వన్డే, ఐదు టీ20లు ఆడనుంది. జనవరి 11న గుజరాత్ లోని వడోదరా స్టేడియంలో తొలి వన్డే జరగబోతుంది.

## డేవిడ్ మిల్లర్ సిక్సర్ల వర్షం

కొత్త ఏడాది వేళ దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ సిక్సర్ల వర్షంతో అభిమానులను హుషారెత్తించారు. SA20 లీగ్ నాలుగో సీజన్‌లో భాగంగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో పర్ల్ రాయల్స్ కెప్టెన్ డేవిడ్ మిల్లర్ అదుతే ఇన్నింగ్స్ ఆడి తన జట్టుకు ఈ సీజన్‌లో మొదటి విజయాన్ని అందించారు. సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌పై మిల్లర్ విధ్వంసం చూసి ఢిల్లీ క్యాపిటల్స్ (DC) యాజమాన్యం పండగ చేసుకుంటోంది.ఐపీఎల్ టీమ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్ జట్టు అయిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో డేవిడ్ మిల్లర్ విశ్వరూపం చూపాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ టీమ్ 150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్య ఛేదనలో పర్ల్ రాయల్స్ టీమ్ కేవలం 35 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. మార్కో యాన్సెన్, అన్రిచ్ నోర్జే ధాటికి రాయల్స్ కుప్పకూలుతుందనుకున్న సమయంలో డేవిడ్ మిల్లర్ క్రీజులోకి వచ్చి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు.డేవిడ్ మిల్లర్ కేవలం 38 బంతుల్లోనే 71 పరుగులు(నాటౌట్) చేసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. మిల్లర్‌కు తోడుగా కీగన్ (45) నిలకడగా ఆడటంతో వీరిద్దరూ ఐదో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మ్యాచ్ చివరి ఓవర్ వరకు వెళ్లినా, మిల్లర్ మరో 2 బంతులు మిగిలి ఉండగానే సిక్సర్‌తో జట్టును గెలిపించారు. ఈ మెరుపు ఇన్నింగ్స్ చూసిన ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులు సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు. ఐపీఎల్ 2026 వేలంలో ఢిల్లీ కేవలం రూ. 2 కోట్ల బేస్ ప్రైస్‌కే మిల్లర్‌ను దక్కించుకోవడం విశేషం.ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఓడిపోయినా, ఆ జట్టు బౌలర్ మార్కో యాన్సెన్ ఒక అరుదైన రికార్డు స ృష్టించారు. SA20 చరిత్రలో 50 వికెట్లు తీసిన మొట్టమొదటి బౌలర్‌గా ఆయన నిలిచారు. అలాగే 19 ఏళ్ల కుర్రాడు నకోబాని మోకోనా 4 వికెట్లతో ఆకట్టుకున్నాడు.

## రషీద్ ఖాన్ కెప్టెన్సీలో వరల్డ్ కప్‌కు అఫ్గాన్ సిద్ధం

### రషీద్ ఖాన్ కెప్టెన్సీలో వరల్డ్ కప్

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026 కోసం అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు తమ సన్నాహకాలను ముమ్మరం చేసింది. స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కెప్టెన్సీలో 15 మంది సభ్యులతో కూడిన జట్టును బోర్డు ఖరారు చేసింది. ఈ జట్టులో సీనియర్ ప్లేయర్లు అయిన గుల్బదిన్ నైబ్, ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ తిరిగి రావడం జట్టుకు పెద్ద బలాన్ని చేకూర్చింది. 2024 టీ20 ప్రపంచ కప్‌లో అఫ్గానిస్థాన్ సంచలన ప్రదర్శనతో సెమీఫైనల్‌కు చేరుకుని చరిత్ర స ృష్టించిన విషయం తెలిసిందే. ఆ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా వంటి దిగ్గజ జట్లను ఓడించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అదే ఊపును 2026 టీ20 ప్రపంచ కప్‌లోనూ కొనసాగించి.. ఈ సారి టైటిల్ సాధించడమే లక్ష్యంగా రషీద్ సేన బరిలోకి దిగుతోంది. ఇదిలా ఉండగా.. భుజం గాయం కారణంగా జట్టుకు కొంతకాలం దూరమైన ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ తిరిగి జట్టులోకి రావడంతో పేస్ విభాగం బలోపేతమైంది. మరోవైపు మిడిలార్డర్‌లో స్థిరత్వాన్ని ఇచ్చేందుకు సీనియర్ ఆల్‌రౌండర్ గుల్బదిన్‌ను ఎంపిక చేశారు. ముజీబ్ ఉర్ రెహ్మాన్ రాకతో స్పిన్ విభాగం మరింత పదునుదేరింది. అయితే యువ స్పిన్నర్ ఘజన్‌ఫర్‌ను రిజర్వ్ ఆటగాడిగా ఎంపిక చేశారు. వికెట్ కీపర్ మహమ్మద్ ఇషాక్, యువ పేసర్ అబ్దుల్లా అహ్మద్‌జాయ్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.అఫ్గానిస్థాన్ గ్రూప్-Dలో ఉంది. ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, యూఏఈ, కెనడా జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 8న చెన్నై వేదికగా న్యూజిలాండ్‌తో మొదటి మ్యాచ్‌లో తలపడనుంది. ప్రపంచ కప్‌నకు ముందు జనవరి 19 నుంచి 22 వరకు యూఏఈలో వెస్టిండీస్‌తో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది.

**అఫ్గానిస్థాన్ జట్టు ఇదే:**

రషీద్ ఖాన్ (కెప్టెన్), రహమానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మహమ్మద్ నబీ, గుల్బదిన్



నైబ్, నజీబుల్లా జద్రాన్, కరీం జనత్, నవీన్ ఉల్ హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫారూఖీ, నూర్ అహ్మద్, మహమ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్.

రిజర్వ్ ఆటగాళ్లు: ఏ.ఎమ్.ఘజన్‌ఫర్, ఇజాజ్ అహ్మద్‌జాయ్, జియా ఉర్ రెహ్మాన్ షరీఫీ.



## టీ 20 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

### కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్‌లకు చోటు

### పేస్, స్పిన్ ఆల్‌రౌండర్లతో ఆసీస్ జట్టు

### జనవరి 31 వరకు మార్పులకు అవకాశం

భారత్ - శ్రీలంక వేదికగా జరగనున్న టీ 20 వరల్డ్ కప్ ఆస్ట్రేలియా తమ జట్టును ప్రకటించింది. ఉపఖండ పరిస్థితులను ద ృష్టిలో పెట్టుకుని, స్పిన్ బౌలింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తూ సెలెక్టర్లు జట్టును రూపొందించారు. నెమ్మదైన పిచ్‌లు, టర్న్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో రాణించేలా సమతూకంతో కూడిన స్క్వాడ్‌ను ఎంపిక చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మిచెల్ స్టార్క్‌కు ప్రత్యామ్నాయాన్ని తీసుకోకపోవడం ఈసారి ఆస్ట్రేలియా వ్యూహంలో పెద్ద మార్పుగా భావిస్తున్నారు. మరోవైపు ఇటీవలే టీ20ల్లోకి అడుగుపెట్టిన కూపర్ కానొలీకి జట్టులో చోటు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఇది స్పిన్‌కు తగిన ఆల్‌రౌండ్ ఎంపికలపై ఆస్ట్రేలియా ద ృష్టి పెట్టిందని సూచిస్తోంది.గాయాల నుంచి కోలుకున్న ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్లకు సెలెక్టర్లు అవకాశం ఇచ్చారు. కమ్మిన్స్ ఈ నెలాఖరులో స్కాన్ చేయించుకోనుండగా, దాని ఫలితాల ఆధారంగా అతడి పూర్తి ఫిట్‌నెస్‌పై స్పష్టత రానుంది. హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఇద్దరూ హ్యామ్‌స్ట్రింగ్ గాయాల నుంచి రికవరీ అవుతున్నారు.జట్టు ఎంపిక వెనుక ఉన్న ఆలోచనను సెలక్షన్ కమిటీ చైర్మన్ జార్జ్ బెయిలీ వివరించారు. "ఇటీవల టీ20 ఫార్మాట్‌లో జట్టుకు మంచి విజయ పరంపర ఉంది. శ్రీలంక, భారత్‌లో ఉండే విభిన్న పరిస్థితులకు తగిన సమతూకంతో జట్టును ఎంపిక చేశాం. కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఫిట్‌నెస్ పరంగా మంచి దిశలో ఉన్నారు. వరల్డ్‌కప్‌కు వారు అందుబాటులో ఉంటారనే నమ్మకం మాకు ఉంది" అని బెయిలీ తెలిపారు. ఇది ప్రాథమిక స్క్వాడ్ మాత్రమేనని, అవసరమైతే జనవరి 31 వరకు మార్పులకు అవకాశం ఉందని కూడా స్పష్టం చేశారు. వరల్డ్ కప్‌కు ముందు పాకిస్తాన్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు జట్టును తర్వాత ప్రకటించనున్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియా ఫిబ్రవరి 11న కొలంబోలో ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడుతుంది. ఫిబ్రవరి 13న జింబాబ్వేతో, ఫిబ్రవరి 16న కాండీలో శ్రీలంకతో, ఫిబ్రవరి 20న ఒమన్‌తో తలపడనుంది. గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే జరుగుతాయి. సూపర్ ఎయిట్‌కు అర్హత సాధిస్తే భారత్‌కు ప్రయాణించాల్సి ఉంటుంది.

**ఆస్ట్రేలియా టీ20 వరల్డ్ కప్ జట్టు**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానొలీ, ప్యాట్ కమిన్స్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, అడమ్ జాంపా.

## రిటైర్మెంట్ ప్రకటించే యోచనలో ఉస్మాన్ ఖవాజా

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో తనదైన ముద్ర వేసిన సీనియర్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలగాలని యోచిస్తున్నారు. 2026 నాటికి ఆయన ఆట నుంచి విరామం తీసుకునే మొదటి ఆటగాడిగా నిలిచే అవకాశం ఉందని క్రీడా వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. వయసు రీత్యా, భవిష్యత్తు ప్రణాళికల ద ృష్ట్యా ఆయన ఈ నిర?యం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్‌లో అత్యంత నమ్మకమైన ఓపెనర్‌గా పేరు తెచ్చుకున్న ఉస్మాన్ ఖవాజా కెరీర్ ముగింపు దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం 37 ఏళ్ల వయసున్న ఖవాజా, రాబోయే ఏడాది లేదా రెండేళ్లలో తన అంతర్జాతీయ కెరీర్‌కు స్వస్తి పలకాలని భావిస్తున్నారు. ముఖ్యంగా 2026లో ఆయన రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఖవాజా రిటైర్మెంట్ వెనుక ప్రధానంగా పెరుగుతున్న వయస్సు, ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయి. గత కొన్ని ఏళ్లుగా ఆయన ఆస్ట్రేలియా తరపున టెస్టుల్లో అదుతేమైన ప్రదర్శన ఇస్తున్నప్పటికీ, యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఆయన తప్పుకోవాలని చూస్తున్నారు. 2025-26లో జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ తర్వాత ఆయన ఆటకు వీడ్కోలు పలికే అవకాశం ఉంది.పాకిస్థాన్‌లో జన్మించి, ఆస్ట్రేలియా జాతీయ జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగిన ఖవాజా ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. టెస్టుల్లో 5000కు పైగా పరుగులు చేసిన ఆయన, క్లిష్ట పరిస్థితుల్లో జట్టును ఆదుకోవడంలో సిద్ధహస్తుడు. డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లైనప్‌కు ఆయనే ప్రధాన బలంగా నిలిచారు.ఖవాజా ఒకవేళ 2026 ప్రారంభంలోనే రిటైర్ అయితే, ఆస్ట్రేలియా మేనేజ్‌మెంట్ కొత్త ఓపెనర్ కోసం అన్వేషణ ప్రారంభించాల్సి ఉంటుంది. ఇప్పటికే స్టీవ్ స్మిత్‌ను ఓపెనర్‌గా ప్రయోగించిన ఆసీస్, భవిష్యత్తు కోసం శామ్ కొన్‌స్టాస్ వంటి యువ ఆటగాళ్లను సిద్ధం చేస్తోంది. ఖవాజా తన రిటైర్మెంట్‌పై అధికారికంగా ఇంకా ఎటువంటి ప్రకటన చేయనప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్, శారీరక శ్రమను ద ృష్టిలో ఉంచుకుని ఆయన 2026లో వీడ్కోలు పలకడం దాదాపు ఖాయమని తెలుస్తోంది.




# సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో పవన్ కొత్త సినిమా

కొత్త ఆశలు.. అంచనాలతో సినీ తారలందరూ 2026కు స్వాగతం పలికారు. ఈ న్యూ ఇయర్‌కు పవన్ కల్యాణ్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెబుతూ గిఫ్ట్ ఇచ్చారు. ఆయన హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా రానున్నట్లు నిర్మాత రామ్ తాళ్లూరి అధికారికంగా తెలిపారు. పవన్ కళ్యాణ్ పేరు పెట్టిన సంస్థ.. జైత్ర రామ్ మూవీస్ బ్యానర్‌పై ఈ సినిమా రానున్నట్లు పోస్టు పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ఇక ఈ ఏడాది ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నటీనటుల ఖాతాల్లో హిట్‌లు పడాలని కోరుకుంటూ మూవీ టీమ్స్ కొత్త సినిమా పోస్టర్లను షేర్ చేశాయి. అగ్ర, యువ కథానాయకులకు సంబంధించిన కొత్త సినిమాల అప్‌డేట్‌లు, లుక్స్‌తో సినీ ప్రియులు నెట్టింట పండగ చేసుకుంటున్నారు.





# స్పిరిట్ నుంచి ప్రభాస్ లుక్ విడుదల

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' నూతన సంవత్సరం సందర్భంగా డార్లింగ్ అభిమానులకు దర్శకుడు సందీప్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. మూవీలోని ప్రభాస్ లుక్‌ను విడుదల చేశారు. ఇప్పటివరకూ తెరపై చూడని సరికొత్త అవతారంలో ప్రభాస్ కనిపించారు. ఒళ్లంతా గాయాలతో కమిలిపోయి ఉండగా, బ్యాండ్-ఎయిడ్‌లు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడ్డారు. ఆయన ముందు త్రిప్తి దిమ్రి నిలబడి ఉంది. రా అండ్ రస్టిక్‌గా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. చూడడానికి 'యానిమల్'లో రణ్‌బీర్ పాత్ర ఛాయలు కనిపిస్తున్నా, ప్రభాస్ కటౌట్ కావడంతో అంతకు మించిన హైఓల్టేజ్ యాక్షన్ చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. 'ఇండియన్ సినిమా.. మీ ఆజానుబాహుడు/ఆజానుబాహు'ను చూడండి. హ్యాపీ న్యూఇయర్ 2026' అని సందీప్ వంగా పేర్కొన్నారు. 'మీరు ఇప్పటివరకూ ఉన్న దానిని ప్రేమించారు. ఇక నుంచి మీకు తెలియనిదానితో ప్రేమలో పడండి' అని టీమ్ పేర్కొంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. సినిమా ప్రారంభం సందర్భంగా 'సౌండ్ స్టోరీ' పేరుతో ఓ ఆడియో టీజర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ప్రభాస్ అకాడమీ టాపర్ అయిన ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్టు తెలుస్తోంది. పోలీసు అధికారి అయినా రిమాండ్ ఖైదీగా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ జైలర్‌గా ఉన్న ప్రకాశ్‌రాజ్‌కీ, ప్రభాస్‌కీ మధ్య సంభాషణ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. ముఖ్యంగా ద్వితీయార్థంలో ఇందుకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్ పంచుతాయని తెలుస్తోంది. ఇదే కథకు ప్రాణమని, మొత్తం సినిమాను మలుపు తిప్పే ఎపిసోడ్ అవుతుందని అంటున్నారు. దీనిపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ఇందులో త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. టి - సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ సంస్థలపై ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు.



# కొత్త ఏడాది.. మరో బోల్డ్ స్టెప్.. భయపడేదేలేదు..

న్యూస్ రీడర్ గా కెరీర్ ను ఆరంభించి.. యాంకర్ గా జబర్దస్త్ లో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకుంది అనసూయ. ముఖ్యంగా బుల్లితెరకు గ్లామర్ ను పరిచయం చేస్తూ.. కామెడీ కార్యక్రమాలలో కూడా గ్లామర్ ఒలకబోసి తన అందాలతో మరింత పాపులారిటీ సంపాదించుకుంది. ముఖ్యంగా తన వాక్చాతుర్యంతో టీఆర్పీ రేటింగ్ అమాంతం పెంచేసి.. దాదాపు 9 ఏళ్ల పాటు నిర్విరామంగా జబర్దస్త్ లో కొనసాగి అందరి మన్ననలు పొందింది. అలా జబర్దస్త్ లో యాంకర్ గా భారీ పాపులారిటీ అందుకున్న ఈమె సినిమాలలో నటిగా అవకాశం అందుకొని.. మరింత క్రేజ్ దక్కించుకుంది. రంగస్థలంలో రంగమ్మత్తగా.. పుష్ప సినిమాలో దాక్షాయినిగా తన పాత్రలతో మెస్మరైజ్ చేసింది. అంతేకాదు రజాకార్ లాంటి మెసేజ్ ఓరియెంటెడ్ చిత్రాలలో కూడా నటించి నటిగా తానేంటో నిరూపించుకుంది అనసూయ. అటు సినిమాలతోనే కాదు ఇటు సమాజంలో జరిగే పలు అంశాలపై కూడా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా స్పందించే ఈమె.. ఇటు బోల్డ్ గా ఫోటోలు షేర్ చేసి అందరిని ఆశ్చర్యపరుస్తూ ఉంటుంది. అంతేకాదు ఎవరు ఏమనుకున్నా తన లైఫ్ తన ఇష్టం అంటూ స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతూ అడ్డొచ్చిన వారికి లెఫ్ట్ అండ్ రైట్ ఇస్తూ తనదైన శైలిలో దూసుకుపోతోంది. ఇక అలాంటి ఈమె న్యూ ఇయర్ 2026 సందర్భంగా ఇంస్టాగ్రామ్ వేదికగా స్విమ్ సూట్ లో కొన్ని ఫోటోలు షేర్ చేసి మరోసారి రచ్చకు తెరలేపింది. అసలే గత కొన్ని రోజులుగా మహిళల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన కామెంట్లకు అనసూయ తనదైన శైలిలో స్పందించింది. అటు శివాజీ కూడా ఈమె వ్యాఖ్యలపై స్పందిస్తూ.. నేను మిమ్మల్ని ఇందులోకి లాగలేదు. కానీ మీరు అడ్డొచ్చారు.. తప్పకుండా మీరు రుణం తీర్చుకుంటాను అంటూ శివాజీ కామెంట్లు చేశారు.. అయితే ఎవరు ఎన్ని కామెంట్లు చేసినా తాను మాత్రం తగ్గేదేలే అని.. ఎవరికి భయపడను అంటూ మరొకసారి అందాలు ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేసింది అనసూయ.



# ఫంకి బ్యూటీ డిమాండ్ బాగుంది..!

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ అనుదీప్ కెవి కాంబినేషన్ లో వస్తున్న ఫంకీ సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్. అంతకుముందు తెలుగులో శ్రీవిష్ణు తో అల్లూరి సినిమా చేసిన ఈ అమ్మడు ఆ టైంలో సరిగా రిజిస్టర్ అవ్వలేదు కానీ డ్రాగన్ సినిమాలో అమ్మడి యాక్టింగ్ గ్లామర్ చూసి తెలుగు యువత కూడా ఫిదా అయ్యారు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో కయదుకి విపరీతమైన ఫాలోయింగ్ పెరిగింది. ఐతే తెలుగులో మళ్లీ విశ్వక్ సినిమాతో తన లక్ టెస్ట్ చేసుకుంటుంది అమ్మడు. ఫంకీ సినిమాలో విశ్వక్ తో జత కడుతున్న కయదు లోహార్ ఈ సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని తన టాలెంట్ తో మెప్పించాలని చూస్తుంది. ఐతే ఫంకీ సినిమా రిలీజ్ కాకముందే కయదు లోహార్ కి మరిన్ని ఆఫర్లు వస్తున్నాయని తెలుస్తుంది. ఇప్పటికే రెండు సినిమాలకు అమ్మడు సైన్ చేసిందట. త్వరలోనే ఆ సినిమాల అనౌన్స్ మెంట్ వస్తాయని తెలుస్తుంది. ఫంకీ లో నిర్మాత కూతురిగా తన తండ్రి డబ్బుని ఆదా చేయాలనే పాత్రలో నటిస్తుంది కయదు లోహార్. ఈ సినిమాలో ఆమె రోల్ మరోసారి తెలుగు ఆడియన్స్ ని ఫిదా అయ్యేలా చేస్తుందని అంటున్నారు. విశ్వక్ సేన్ సినిమా ఫంకీతో ఫిబ్రవరి వాలెంటైన్ వీక్ లో ప్రేక్షకుల ముందుకు వస్తుంది అమ్మడు. చాలా తక్కువ మందికి గ్లామర్ తో పాటు యాక్టింగ్ లో కూడా మార్కులు పడతాయి. డ్రాగన్ లో తన రోల్ తో అటు యాక్టింగ్ తో ఇంప్రెస్ చేస్తూనే తన గ్లామర్ తో ఆకట్టుకుంది కయదు. అందుకే అమ్మడికి తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు వస్తున్నాయి. ఎలాగు విశ్వక్ సినిమా తర్వాత తెలుగులో అమ్మడు బిజీ అవ్వడం గ్యారెంటీ అని తెలుస్తుంది. యువ హీరోలు కూడా కయదు తో జత కట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో ఎక్కువ డిస్కషన్ జరిగిన హీరోయిన్ గా కయదు లోహర్ కి మంచి క్రేజ్ ఏర్పడింది. తప్పకుండా అమ్మడికి తెలుగులో స్టార్ స్టేటస్ వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. విశ్వక్ సినిమాలో హీరోయిన్స్ కి బలమైన పాత్రలు పడతాయి. అనుదీప్ సినిమా కాబట్టి ఫంకీ సినిమాలో కయదు పాత్ర కచ్చితంగా ఆడియన్స్ కి ఇంప్రెస్ చేస్తుందని అనిపిస్తుంది. అల్లూరి తర్వాత డ్రాగన్ తో హిట్ కొట్టి మళ్లీ ఫంకీతో రీ ఎంట్రీ ఇస్తున్న కయదుకి ఈ సినిమా ఎలాంటి రిజల్ట్ ఇస్తుందో చూడాలి. సినిమాలే కాదు కయదు సోషల్ మీడియా ఫోటో షూట్స్ కూడా సూపర్ హైప్ తెచ్చుకుంటున్నాయి. డ్రాగన్ లాంటి హిట్ తెలుగులో కూడా పడితే మాత్రం కయదుని ఆపడం ఎవరి వల్లా కాదనేలా పరిస్థితి ఉంటుంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

# కొత్త ఏడాదిలో.. పేదలకు 'కొత్త' కానుక

- రేషన్ షాపుల్లో కిలో రూ. 20కే గోధుమ పిండి
- ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.. ప్రజాభీష్టం మేరకే పథకం అమలు



**రాజమహేంద్రవరం, జనవరి 01 (సమయం న్యూస్):**
నూతన సంవత్సరం వేళ కూటమి ప్రభుత్వం పేదలకు శుభవార్త చెప్పింది. ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్) ద్వారా అతి తక్కువ ధరకే నాణ్యమైన గోధుమ పిండి (చెక్కి అట్టా)ని అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకాన్ని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. నగరంలోని 11వ డివిజన్ వి.ఎల్.పురం పార్కు సమీపంలోని రేషన్ షాపు వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ లబ్ధిదారులకు కిలో రూ. 20 చొప్పున గోధుమ పిండి ప్యాకెట్లను అందజేసి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి మాట్లాడుతూ.. "బయటి మార్కెట్లో గోధుమ పిండి ధరలు సామాన్యులకు భారంగా మారాయి. రేషన్ ద్వారా గోధుమ పిండిని అందించాలని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను కూటమి ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. ప్రజల కోరిక మేరకే కొత్త ఏడాది కానుకగా కిలో రూ. 20కే దీనిని అందిస్తున్నాం" అని తెలిపారు. కొంచెం ఆలస్యమైనప్పటికీ ప్రజలకు మేలు చేసే పనులనే తమ ప్రభుత్వం చేపడుతుందని, ఇది మంచి ప్రభుత్వమని చెప్పడానికి ఇదొక నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పెన్షన్ల పంపిణీపైనా స్పందన జనవరి 1వ తేదీన బ్యాంకులకు సెలవు ఉన్న కారణంగా, వృద్ధులు, వితంతువులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఒక రోజు ముందుగానే (డిసెంబర్ 31న) పెన్షన్లు పంపిణీ చేసిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన ప్రభుత్వం తమదని ఆయన వ్యాఖ్యానించారు. డివిజన్ ఇన్చార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు, డివిజన్ కమిటీ సభ్యులు, రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం

- పొదిలి ఘటనపై మంత్రి టీజీ భరత్ సీరియస్
- బాధితుడు అవినాష్‌తో ఫోన్‌లో పరామర్శఎస్సైపై చర్యలు తప్పవని హామీ



**అమరావతి, జనవరి 1 (సమయం న్యూస్):**
ఆర్యవైశ్యులకు, వ్యాపారస్తులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ భరోసా ఇచ్చారు. ప్రకాశం జిల్లా పొదిలిలో ఆర్యవైశ్య వ్యాపారి యాదాల అవినాష్ పట్ల స్థానిక ఎస్సై అనుచితంగా ప్రవర్తించి, చేయి చేసుకోవడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన తనను ఎంతో బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి టీజీ భరత్ బాధితుడు అవినాష్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి ధైర్యం చెప్పిన మంత్రి, "నీకు ఎలాంటి కష్టమొచ్చినా వెంటనే నన్ను సంప్రదించు.. నేను చూసుకుంటాను" అని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో హద్దు మీరి ప్రవర్తించిన ఎస్సైపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం వ్యాపారులకు, ఆర్యవైశ్యులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇందుకు నిదర్శనంగానే పెనుగొండను 'వాసవి పెనుగొండ'గా పేరు మార్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అధికారులు వ్యాపారుల పట్ల గౌరవంగా నడుచుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరావృతమైతే ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. ఆర్యవైశ్య సోదరులకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకునే బాధ్యత తమదేనని మంత్రి స్పష్టం చేశారు.

# శ్రీశైలంలో శాశ్వత 'వేస్ట్ ప్రాసెసింగ్' ప్లాంట్



- చెత్త నుంచి సంపద సృష్టి మా లక్ష్యం
- ప్లాస్టిక్ రహిత క్షేత్రంగా మారుస్తాం
- స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభిరామ్ హామీ

**అమరావతి, జనవరి 1 (సమయం న్యూస్):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తూ, అక్కడ శాశ్వత పద్ధతిలో అత్యాధునిక 'వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్'ను ఏర్పాటు చేస్తామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రకటించారు. గురువారం అమరావతిలోని కార్పొరేషన్ కార్యాలయంలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన ఈ కీలక హామీ ఇచ్చారు. శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు ఏవి రమణ, బోడేపూడి వెంకట సుబ్బారావు, శంకరశెట్టి పిచ్చయ్యలు చైర్మన్ పట్టాభిరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీశైల మల్లికార్జున స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందించి సత్కరించారు. అనంతరం క్షేత్రంలో పారిశుద్ధ్యం, వేస్ట్ మేనేజ్‌మెంట్, ప్లాస్టిక్ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్లాస్టిక్ రహిత శ్రీశైలంఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ.. "శ్రీశైలాన్ని ప్లాస్టిక్ రహిత క్షేత్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, దానికి ప్రత్యామ్నాయంగా బయోడిగ్రేడబుల్ మంచినీటి సీసాలను భక్తులకు అందుబాటులోకి తెస్తాం" అని తెలిపారు. నిత్యం వేలాది మంది భక్తులతో రద్దీగా ఉండే ఈ క్షేత్రంలో చెత్త పేరుకుపోకుండా పకడ్బందీ చర్యలు చేపడతామన్నారు. వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా దేవస్థానానికి ఆదాయం సమకూర్చేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన వివరించారు. దీని ద్వారా క్షేత్రంలోని మొక్కల పెంపకానికి అవసరమైన సేంద్రీయ ఎరువులను తయారు చేస్తారు. శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేసి దేవాలయానికి ఆదాయం వచ్చే మార్గాలను ఏర్పాటు చేస్తారు. శ్రీశైలాన్ని దేశంలోనే ఒక మోడల్ పుణ్యక్షేత్రంగా మారుస్తామని చెప్పారు. త్వరలోనే అధికార బృందంతో కలిసి శ్రీశైలం పర్యటించి, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి స్వచ్ఛ శ్రీశైలం బాధ్యతను స్వయంగా పర్యవేక్షిస్తానని పట్టాభిరామ్ వెల్లడించారు.

# లక్ష్యాలను ఛేదించాలి.. ప్రజలకు మెరుగైన సేవలందించాలి

- శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అవసరం
- విజయనగరం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్
- క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**విజయనగరం, జనవరి 1 (సమయం న్యూస్):**
నూతన సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేలా పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని విజయనగరం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ ప్రాంగణంలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ దామోదర్ సతీసమేతంగా కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, మంచి సేవలందిస్తూ పోలీసు శాఖ ప్రతిష్టను పెంచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పోలీసు కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటూ విజయాలు అందుకోవాలని కోరారు. జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఎస్పీ కోరారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగిన పౌరునిగా వ్యవహరించాలని సూచించారు. ఈ వేడుకల్లో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, ఎస్సి ఎస్టి సెల్ డిఎస్పీ ఎమ్.వీరాకుమార్, డిటిసి డిఎస్పీ పి.నారాయణ రావు, ఎఆర్ డిఎస్పీ ఇ.కోటిరెడ్డి, ఎస్బి సిఐలు ఎ.వి.లీలారావు, ఎస్.విద్యాసాగర్, ఇతర సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## కలెక్టర్ డీకే బాలాజీకి శుభాకాంక్షల వెల్లువ

**మచిలీపట్నం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అధికారులు**



**మచిలీపట్నం, జనవరి 01 (సమయం న్యూస్):**
నూతన సంవత్సరం సందర్భంగా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గారికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. గురువారం ఉదయం మచిలీపట్నంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ముఖ్య అధికారులు, సిబ్బంది కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఏడాదిలో జిల్లా అభివృద్ధిలో తాము భాగస్వాములవుతామని ఈ సందర్భంగా అధికారులు ఆకాంక్షించారు. అధికారుల శుభాకాంక్షలను స్వీకరించిన కలెక్టర్ డీకే బాలాజీ, వారందరికీ తిరిగి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో, మరింత అంకితభావంతో పని చేయాలని ఆయన సూచించారు. ఉదయం నుంచే రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు క్యూ కట్టి మరీ కలెక్టర్‌ను కలిసి విషెస్ చెప్పడం కనిపించింది.

## శ్రీవారి లడ్డూలకు రికార్డు డిమాండ్!

**గత ఏడాదితో పోలిస్తే 10 శాతం పెరిగిన విక్రయాలు**

**రుచి, నాణ్యతపై భక్తుల హర్షం - డిసెంబర్ 27న ఆల్ టైమ్ రికార్డు**



**తిరుమల, జనవరి 01 (సమయం న్యూస్)**
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ ఏడాది లడ్డూల విక్రయాల్లో సరికొత్త రికార్డు నమోదైంది. గత ఏడాదితో పోల్చితే ఈ సంవత్సరం లడ్డూల అమ్మకాలు ఏకంగా 10 శాతం పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా డిసెంబర్ 27వ తేదీన లడ్డూల విక్రయాల్లో ఆల్ టైమ్ రికార్డు నమోదైంది. ఆ ఒక్కరోజే భక్తులు ఏకంగా 5.13 లక్షల లడ్డూలను కొనుగోలు చేయడం విశేషం. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రసాదం నిల్వలను అందుబాటులో ఉంచడం వల్లే ఇది సాధ్యమైంది. లడ్డూల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం, స్వచ్ఛమైన నెయ్యి, యాలకులు, ముంతమామిడి వంటి దినుసులను సరైన మోతాదులో వినియోగించడంతో లడ్డూల రుచి మరింత పెరిగిందని భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఉండటంతో భక్తులు అదనపు లడ్డూలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది విక్రయాలు భారీగా పెరగడానికి నాణ్యతే ప్రధాన కారణమని తెలుస్తోంది.

## రేషన్ షాపుల ద్వారా గోధుమపిండి పంపిణీ

**ప్రారంభించిన పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు**



**విజయవాడ, జనవరి 1:** రేషన్ దుకాణాల ద్వారా గురువారం నుంచి ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోధుమపిండి పంపిణీని ప్రారంభించింది. ఈ మేరకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు, కలెక్టర్ కలెక్టర్ లక్ష్మీశా, జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు ఢిల్లీ రావు. నేటి నుంచి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అదనంగా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామని తెలిపారు. బియ్యం, పంచదారతో పాటు, గోధుమపిండి, జొన్నలు కూడా ఇస్తున్నామని వెల్లడించారు. ఇటీవల సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినప్పుడు ప్రజలకు నాణ్యమైన గోధుంపిండి తక్కువ ధరకు ఇవ్వాలని సూచించారని ప్రస్తావించారు. తమ ఉన్నతాధికారులు ఎఫ్‌సీఐతో కో ఆర్డినేట్ చేసుకుని 1850 టన్నుల గోధుమపిండి ప్రతి నెలా వచ్చేలా మాట్లాడారని తెలిపారు. మంచి ప్యాకింగ్‌తో చక్కీ గోధుమపిండిని ప్రజలకు కిలో రూ. 20లకే అందజేస్తున్నామని వెల్లడించారు. ప్రతి శాంపిల్‌ను తమ క్వాలిటీ వింగ్ పరిశీలించిన తర్వాతే ప్యాకింగ్ చేయించారని చెప్పుకొచ్చారు. 17లక్షల కార్డు హోల్డర్స్‌కు ఇచ్చేందుకు ఇప్పుడు స్టాకు ఉందని తెలిపారు. జిల్లా కేంద్రాలతో పాటు, ఆ తర్వాత ఇతర ప్రాంతాల్లో కూడా ఈ గోధుమపండి అందజేస్తామని వివరించారు. ఇప్పుడు ఆరు జిల్లాల్లో అమలు చేస్తున్నామని, వచ్చే నెల మరో రెండు జిల్లాల్లో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఢిల్లీ రావు సూచించారు.రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఈరోజు నుంచి చక్కీ గోధుమపిండి పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. పిల్లలు, వృద్ధులకు మంచి న్యూట్రిషన్ ఫుడ్‌గా ఇది బాగా ఉపయోగపడుతుందని వెల్లడించారు. హెల్తీ గోధుమపిండితో ఆరోగ్యం కూడా బాగుంటుందని కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు.

# మనమిత్ర'లో ద్రవిడ వర్సిటీ ఫలితాలు

**వాట్సాప్‌లో 'హాయ్' చెప్తే చాలు!**

**దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాల విడుదల**




**అమరావతి, జనవరి 1 (సమయం న్యూస్):**

ఫలితాల కోసం వెబ్‌సైట్ల చుట్టూ తిరిగే పని లేకుండా, విద్యార్థులు తమ చేతిలోని స్మార్ట్ ఫోన్ ద్వారానే క్షణాల్లో ఫలితాలు తెలుసుకునే వినూత్న విధానానికి ద్రవిడ విశ్వవిద్యాలయం శ్రీకారం చుట్టింది. చిత్తూరు జిల్లా కుప్పంలోని ద్రవిడ విశ్వవిద్యాలయం మొట్టమొదటి సారిగా సెమిస్టర్ ఫలితాలను 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విడుదల చేయనుంది. గురువారం ఉదయం 10 గంటలకు ఈ ఫలితాలు అందుబాటులోకి రానున్నాయని యూనివర్సిటీ అధికారులు వెల్లడించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాలు విడుదల చేస్తున్న మొట్టమొదటి యూనివర్సిటీగా ద్రవిడ విశ్వవిద్యాలయం చరిత్ర సృష్టించనుంది. సాంకేతికతను విద్యార్థులకు చేరువ చేయడంలో భాగంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులు తమ మొబైల్ ఫోన్‌లో 9552300009 అనే 'మనమిత్ర' వాట్సాప్ నెంబర్‌ను సేవ్ చేసుకోవాలి. ఆ నెంబర్‌కు వాట్సాప్‌లో హాయ్ అని మెసేజ్ పంపాలి.వెంటనే సంబంధిత సెమిస్టర్ ఫలితాల వివరాలు వాట్సాప్‌లోనే కనిపిస్తాయి.

# తిరుమలలో పెరిగిన రద్దీ

**మూడోరోజూ కొనసాగిన వైకుంఠ దర్శనాలు**



**తిరుమల,జనవరి 1:** తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. అలిపిరి వద్ద వాహనాలు రద్దీగా మారాయి. కొత్త సంవత్సరం కావడంతో కొండపైకి వేలాదిగా భక్తులు తరలిచ్చారు. శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30న ప్రారంభమైన వైకుంఠద్వార దర్శనాలు ప్రశాంతంగా సాగుతున్నాయి. మొదటి 3 రోజులు ఈ-డిప్ దర్శన టోకెన్లు కలిగిన భక్తులను అనుమతించారు. వారిని శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ ప్రవేశ మార్గాల నుంచి టోకెన్లను స్కాన్ చేసి దర్శన క్యూలైన్లలోకి అనుమతించారు. గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం 5 గంటల వరకు 40,008 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. ఇప్పటివరకు 1,77,337 మంది వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నట్లు పేర్కొంది. ఈ-డిప్ టోకెన్లు పొందిన భక్తుల దర్శనాలు పూర్తయిన తర్వాత టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులను శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించేందుకు వీలుగా అక్టోపస్ భవనం పాయింట్ నుంచి సర్వదర్శనం క్యూలైన్‌లోకి అనుమతిస్తున్నారు.

# శ్రీశైలంలో న్యూ ఇయర్ రద్దీ

**శ్రీశైలం, జనవరి 1:** శ్రీశైలంమల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. గురువారం వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆర్జిత సేవలు, అభిషేకాలు నిలిపివేశారు. భక్తులకు అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది.

# వైకాపా కంటే మావోలు బెటర్

**ఎమ్మెల్యే కళా వెంకటరావు**

**విజయనగరం, జనవరి 1:** వైసీపీ నేతల కంటే మావోయిస్టులే నయం అంటూ చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు మండిపడ్డారు. నక్సల్స్ సిద్ధాంతం కోసం పోరాడితే, వైసీపీ నాయకులకు సిద్ధాంతమే లేదు. కేవలం బెదిరింపులకు పాల్పడడమే వారి లక్ష్యం కళా వెంకటరావు ధ్వజమెత్తారు. విజయనగరం జడ్పీ అతిథి గృహంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణపై నిప్పులు చెరిగారు. పీపీపీ పద్ధతిలో వైద్య కళాశాలల నిర్మాణ, నిర్వహణకు ముందుకు వచ్చిన వారిని, అభివృద్ధి పనులు చేయడానికి ఆసక్తి చూపుతున్న కాంట్రాక్టర్లను బెదిరిస్తూ రాజ్యాంగేతర శక్తులుగా తయారయ్యారని మండిపడ్డారు.

# కసాపురం ఆంజనేయుడిని దర్శించుకున్న మంత్రి కేశవ్



**అనంతపురం,జనవరి 1:** అనంతపురం జిల్లా కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గురువారం ఉదయం మంత్రికి ఆలయ ఈవో విజయరాజు, వేదపండితులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి పూజ సామగ్రిని సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులు వారికి స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి వెంట తెదేపా నాయకులు, ఆలయాధికారులు ఉన్నారు.

# సాంకేతికతను అలవర్చుకుంటే మెరుగైన ఫలితాలు



- సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్
- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**విజయవాడ, జనవరి 1 (సమయం న్యూస్):**

సమయం ఆదాతోపాటు సులభతరంగా పనిచేయడానికి ఆధునిక సాంకేతికతను ఉద్యోగులు ఉపయోగించుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలిపారు. స్థానిక పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రాంగణం ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ లో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంచాలకులు కే. విశ్వనాథన్ ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు ఉద్యోగులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన కృత్రిమ మేథ (ఏఐ), చాట్ జీపీటీ, గూగుల్ జెమినీ లాంటి వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. దీనివల్ల సమయం ఆదాతోపాటు పనిని సులభతరంగా చేయొచ్చన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా గా ఈ శాఖలో చేరి స్వల్పకాలమే అయ్యిందని, గతంలో కంటే ఉద్యోగులు తమ పనితీరులో మెరుగైన ఫలితాలు కనపర్చారని కితాబిచ్చారు. ప్రెస్ రిలీజ్ లకే పరిమితం కాకుండా, కొత్త ప్రచార పద్ధతులను అవలంబించాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఉద్యోగి కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకెళ్లడం వల్ల శాఖ మరింత బలోపేతమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్య సాధనకు చేరువకాగలమన్నారు. శాఖలో సిబ్బంది కొరత ఉన్నా, కొత్త జిల్లాలు ఏర్పడటంతో పని భారం పెరిగినా అందుబాటులో ఉన్న అధికారులు, సిబ్బందితోనే విజయవంతంగా తమ విధులు నిర్వర్తించడం అభినందనీయమని సంచాలకులు కే. ఎస్. విశ్వనాథన్ తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి. కిరణ్ కుమార్, ఐ. సూర్యచంద్రరావు, సీఐఈ ఓ. మధుసూధన, ఆర్ఐఈ డాక్టర్. టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, కే. నారాయణ రెడ్డి, కే. తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో 'పోలవరం' టాప్.. ఇదే మా లక్ష్యం

- రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేద్దాం..
- గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేలా వనరుల వినియోగం..
- ఏపీడీ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ పిలుపు

**రంపచోడవరం, జనవరి 1 (సమయం న్యూస్):**

నూతనంగా ఏర్పాటైన పోలవరం జిల్లాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు అధికారులంతా సమిష్టిగా కృషి చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ పిలుపునిచ్చారు. గురువారం రంపచోడవరం డ్వామా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ విశ్వనాధ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. పోలవరం జిల్లాలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ వనరులను నిబంధనల మేరకు సద్వినియోగం చేసుకుంటే గిరిజన ఆదివాసీల జీవన ప్రమాణాలు గణనీయంగా పెరుగుతాయని, తద్వారా నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని 12 మండలాల్లో ఉపాధి హామీ పథకాన్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయడానికి మంచి అవకాశాలు ఉన్నాయని ఏపీడీ తెలిపారు. గ్రామీణ శ్రామికుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలన్నారు. రానున్న రోజుల్లో పోలవరం జిల్లాను ఉపాధి హామీ అమలులో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు క్షేత్ర స్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఓలు సత్యనారాయణ, స్వామి, రెడ్డిబాబు, ప్రకాష్, చినబాబు, సురేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలూరు మేయర్‌కు శుభాకాంక్షల వెల్లువ

- కిటకిటలాడిన క్యాంప్ కార్యాలయం
- భక్తిశ్రద్ధలతో నూతన ఏడాది ప్రారంభం
- ఎమ్మెల్యే, కలెక్టర్‌కు మేయర్ దంపతుల విషెస్



**ఏలూరు - జనవరి 1(సమయం న్యూస్):**

నూతన సంవత్సరం సందర్భంగా ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్, ఆమె భర్త ఎస్ఎంఆర్ పెదబాబులకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. గురువారం పవర్ పేటలోని మేయర్ క్యాంప్ కార్యాలయానికి అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోటెత్తారు. ఉదయం నుంచే సందడి వాతావరణం నెలకొంది. మేయర్ దంపతులు ఉదయం పవర్ పేటలోని వాసు దేవాలయం, శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చారణలతో వారికి ఆశీర్వచనాలు అందించారు. మేయర్ మాట్లాడుతూ.. ఈ కొత్త ఏడాదిలో నగర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం తమకు కలగాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే, కలెక్టర్‌కు శుభాకాంక్షలు అనంతరం మేయర్ నూర్జహాన్, పెదబాబు దంపతులు.. ఏలూరు ఎమ్మెల్యే మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్యను, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్విని మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పవర్ పేటలోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భారీ సంఖ్యలో జనం పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఏ. భాను ప్రతాప్, ఎం.ఈ సురేంద్రబాబు, మున్సిపల్ మేనేజర్, డీఈలు, ఏఈలు, రెవెన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సానిటరీ ఇన్స్పెక్టర్లు, మెప్మా పీడీ, సచివాలయ సిబ్బంది మేయర్‌ను కలిసి విషెస్ చెప్పారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, పార్టీ క్లస్టర్ ఇన్చార్జులు, డివిజన్ ఇన్చార్జులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పార్టీ క్యాడర్ పెద్ద ఎత్తున తరలివచ్చారు. నగరంలోని పలు వ్యాపార సంస్థల యజమానులు, విద్యా సంస్థల అధినేతలు, మున్సిపల్ స్కూల్ ఉపాధ్యాయులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు మేయర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# భూ యజమానులకు భారీ కానుక

## 22-ఏ జాబితా నుంచి 5 రకాల భూములు అవుట్!

- రైతులకు రెవెన్యూ శాఖ న్యూ ఇయర్ గిఫ్ట్..
- తొలి ఫైలుపై మంత్రి అనగాని సంతకం..
- ఒక్క డాక్యుమెంట్ ఉన్నా సరిపోతుంది..
- ఈ ఏడాది 'భూ నామ సంవత్సరం'



**అమరావతి, జనవరి 1 (సమయం న్యూస్):**

నూతన సంవత్సరం వేళ రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి కూటమి ప్రభుత్వం అదిరిపోయే కానుక అందించింది. ఎన్నాళ్లుగానో భూ యజమానులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న నిషేధిత భూముల జాబితా (22-ఏ) నుంచి 5 రకాల భూములను తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. గురువారం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కొత్త ఏడాదిలో తొలి ఫైలుపై సంతకం చేసి ఈ నిర్ణయాన్ని అమలులోకి తెచ్చారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రైతులు, భూ యజమానులకు ఉపశమనం కల్పించేందుకు ఈ కింది 5 రకాల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించారు:

- మాజీ, ప్రస్తుత సైనికోద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు.
- 18.06.1954కు ముందు అసైన్ చేసిన భూములు.
- ప్రైవేట్ పట్టా భూములు.
- ఒక సర్వే నెంబర్‌లో కొంత భూమి వివాదంలో ఉంటే, మిగిలిన భూమిని సబ్-డివిజన్ చేసి నిషేధిత జాబితా నుంచి తొలగిస్తారు.
- గతంలో పొరపాటున 22-ఏ లో చేరిన భూములు.

### మరో 4 రకాలపై త్వరలో నిర్ణయం

షరతులు గల పట్టా భూములు, సర్వీసు ఇనామ్ భూములు, రీ-సర్వేలో పొరపాటున చేరిన చుక్కల భూములపై త్వరలోనే 'గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్' సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. అలాగే 'ఫ్రీ హోల్డ్' భూములపైనా రెండు నెలల్లో స్పష్టత ఇస్తామన్నారు. భూములను జాబితా నుంచి తొలగించడానికి రైతులను ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. 10(1) రిజిస్టర్, అడంగల్స్, ఎస్ఎఫ్ఎ, అసైన్మెంట్ రిజిస్టర్లు, డీఆర్ దస్త్రాలు, 8-ఏ రిజిస్టర్లు లేదా డీకేటీ పట్టాల్లో.. వీటిలో ఏ ఒక్క పత్రం ఉన్నా చాలని స్పష్టం చేశారు. ఇది 'భూ నామ సంవత్సరం' గత ప్రభుత్వ హయాంలో భారీగా భూ అక్రమాలు జరిగాయని, ఈ ఏడాది వాటన్నింటినీ కక్కిస్తామని మంత్రి అనగాని హెచ్చరించారు. అందుకే ఈ ఏడాదిని 'భూ నామ సంవత్సరం'గా భావిస్తున్నానన్నారు. నకిలీ పత్రాలతో జరిగిన రిజిస్ట్రేషన్లను రద్దు చేసే అధికారాన్ని కలెక్టర్లకు ఇస్తున్నట్లు ప్రకటించారు.

### 21 లక్షల పాస్ పుస్తకాలు

శుక్రవారం నుంచి ఈ నెల 9వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల 80 వేల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఏఐ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగిస్తామని వెల్లడించారు.